జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 06 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 211 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:07 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నవంబర్ 22లోపు అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి

**తొలిసారిగా బ్యాలెట్‌పై అభ్యర్థుల కలర్ ఫోటోలు**

**బీహార్‌లో ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడి**

బిహార్ పోల్ దంగల్‌కు రంగం సిద్ధమైంది.అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు సర్వం సిద్ధమైంది. రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. సీఈసీ మిగతా1 2లో..

## దగ్గుమందుపై తెలంగాణ ఉక్కుపాదం..

**కోల్డ్రిఫ్ సిరప్ వాడకంపై నిషేధం రాష్ట్రంలో అమ్మకాల నిలిపివేత**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అభంశుభం తెలియని చిన్నారుల వరుస మరణాలకు కారణం అవుతున్న దగ్గు మందుపై తెలంగాణ ప్రభుత్వం మిగతా 2లో..

# నేటి నుంచి పెరగనున్న సిటీ బస్సుల్లో ఛార్జీలు

## కనీస చార్జీపై 50శాతం టికెట్ ధరలు పెంపు

నగరవాసులపై మరో పిడుగు పడనుంది. హైదరాబాద్ పరిధిలో నడిచే అన్ని రకాల సిటీ బస్సుల్లో అదనపు ఛార్జీలు నేటి నుంచి పెరగనున్నాయి. కనీస చార్జీపై 50 శాతం టికెట్ ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ ఆర్టీసీ ప్రకటించింది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎలక్ట్రిక్ బస్సులు ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ అన్ని బస్సుల్లో మొదటి మూడు స్టేజీలకు రూ.5, నాలుగో స్టేజీ నుంచి చివరి దాకా మిగతా 2లో..



## ఆర్టీసీ ఛార్జీలు పెంపు దుర్మార్గం

- జంట నగరంలో ఎందుకు పెంచారు?
- కాంగ్రెస్‌ను ఓడించారనే కక్షతో పెంపు
- ఉచిత బస్సు పథకంతో ఆర్టీసీ దివాళా
- ఆర్టీసీ ప్రగతి రథచక్రాలు సైతం ధ్వంసం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో సిటీ బస్సు కనీస ఛార్జీని ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా రూ.10 పెంచాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా వ్యతిరేకించారు. పండుగ సమయంలో తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయంగా అభివర్ణించారు. పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మిగతా 2లో..

## సుప్రీం ముందు రిజర్వేషన్ల

# పంచాయతీ

- బీసీ రిజర్వేషన్లపై నేడు సుప్రీంకోర్టులో విచారణ
- ఢిల్లీ పయనమైన తెలంగాణ కాంగ్రెస్ నేతలు
- బలమైన వాదనలు వినిపించేందుకు కసరత్తు
- సీనియర్ న్యాయవాదులను కలిసే అవకాశం



**టీ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టారు. నేడు బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరగబోతోంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీకి వెళ్లబోతున్నారు. హస్తినలో సీనియర్ న్యాయవాదులను కలవబోతున్నారు. న్యాయపరమైన అంశాలపై సలహాలు, సూచనలు తీసుకోబోతున్నారు కాంగ్రెస్ నేతలు. ఇక బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేలా సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెడీ అయింది.**

ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపిస్తామంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి.. తెలంగాణ ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే జీవో ఇవ్వడం, అసెంబ్లీలో బిల్లు పాస్ చేయడం, ఆర్డినెన్స్ తీసుకు రావడం వంటి పరిణామాలు జరిగాయి. స్థానిక సంస్థలకు సంబంధించి జీవో నెంబర్ 9 కూడా ఇవ్వడం జరిగింది. 42 శాతం మిగతా 12లో..

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి ఎవరు?

**ఎంపికలో కాంగ్రెస్, బీజేపీ తర్జనభర్జన..**

జూబ్లీహిల్స్ బైపోల్.. షెడ్యూల్‌కు ముందే కాక రేపుతోంది. ప్రధాన పార్టీల్లో టెన్షన్ పుట్టిస్తోంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు బీఆర్ఎస్ ఇప్పటికే క్యాంపెయిన్ ప్రారంభించింది. మాగంటి సతీమణి సునీతకు టికెట్ కేటాయించి.. జోరుగా ప్రచారం నిర్వహిస్తుంది. సానుభూతి అస్త్రాన్ని జోడించి.. జూబ్లీహిల్స్ ప్రజలు మాగంటి కుటుంబానికి అండగా ఉండాల్సిన సమయం వచ్చిందంటున్నారు బీఆర్ఎస్ నేతలు..జూబ్లీహిల్స్‌లో ఎలాగైనా గెలవాలని పట్టుదలతో ఉన్నాయి అధికార కాంగ్రెస్, విపక్ష బీజేపీ.. రెండు పార్టీలు ఈ ఎన్నికను ప్రస్టేజ్‌గా తీసుకుని.. కమిటీలు, సబ్ కమిటీలు, సర్వేలు, సమీక్షలతో బిజీగా మారాయి. అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టాయి. కాంగ్రెస్ మిగతా 12లో..

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న

# వానలు..

- నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం
- రోడ్లమీదకి భారీగా వర్షపు నీరు చేరిక
- తీవ్ర ఇబ్బందులు పడ్డ వాహనదారులు
- మరో నాలుగు రోజులు కుండపోత వర్షం!
- మూసీ నది పరివాహక ప్రజలకు అలర్ట్..
- ముందే అప్రమత్తమైన అధికారులు



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. ఉదయం 7 గంటలు మొదలు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్, ఫిల్మ్ నగర్, ఖైరతాబాద్, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, లక్డీకపూల్, నాంపల్లి, కోఠి, సుల్తాన్‌బజార్, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్ తోపాటు నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. క్యూములో నింబస్ మిగతా 12లో..

# నేపాల్ అతలాకుతలం

- తూర్పు నేపాల్‌లో భారీ వర్షాలు
- పలుచోట్ల విరిగిపడ్డ కొండచరియలు
- భారీ వర్షాలకు 51మంది మృత్యువాత
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- భూటాన్‌లో బీభత్సం సృష్టిస్తున్న వరదలు
- పశ్చిమబెంగాల్‌లోనూ వరదల బీభత్సం
- డార్జిలింగ్‌లో బీభత్సం సృష్టిస్తున్న వర్షాలు
- వరదల కారణంగా 17 మంది మృతి



నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో మృతి చెందిన వారి సంఖ్య 51కి చేరింది. తూర్పు నేపాల్‌లో గత24 గంటల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడ్డ ఘటనల్లో ఈ మరణాలు సంభవించాయి. అత్యధికంగా ఇల్లాం జిల్లాలో 37 మంది ప్రాణాలు కోల్పోయారు. సూర్యోదయ, మంగ్సేబంగ్, దేవ్ మై ప్రాంతాల్లోనూ మరణాలు నమోదయ్యాయి. పలువురు గాయపడగా అనేకమంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సహాయక సిబ్బంది తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో నేపాల్ సైన్యంతో పాటు పోలీసులు, ఇతర సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. ఎగువ ప్రాంతాల్లోని వానలకు కాఠ్ మాండూ లోయలోని భాగమతి, బిష్ణుమతి సహా పలు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లు, దుకాణాల్లోకి వరదనీరు చేరుతోంది. నదీ పరివాహక ప్రాంతాల్లోని రోడ్లపై ప్రయాణాలు చేయవద్దని ప్రజలను అధికారులు సూచించారు. కాఠ్ మాండూ సహా మిగతా 2లో..

## గద్దెల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం

**మేడారంలో గద్దెల చుట్టూ ఉన్న నిర్మాణాల కూల్చివేత**

ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మల గద్దెల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భక్తులకు దర్శన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం మిగతా 12లో..

## కరూర్ తొక్కిసలాట ప్లాన్డ్ ఇన్సిడెంట్..!

**నటి ఖుష్బూ సంచలన వ్యాఖ్యలు**

కరూర్ తొక్కిసలాట ఘటనపై సినీనటి, బీజేపీ నేత కుష్బూ సంచలన ఆరోపణలు చేశారు. ఆ తొక్కిసలాట ప్లాన్డ్ ఇన్సిడెంట్ అని ఆరోపించారు. తమిళనాడులోని కరూర్ టీవీకే చీఫ్ విజయ్ కరూర్ ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ మిగతా 12లో..



# పల్లె నుంచి పట్నం బాట..

## రద్దీగా మారిన విజయవాడ - హైదరాబాద్ హైవే

బతుకమ్మ, దసరా పండుగలు ముగియడంతో సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. సెలవులు ముగియడంతో విజయవాడ –హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహన రద్దీ నెలకొంది. పల్లెల నుంచి నగరాల వైపు ప్రజలు తిరిగి వెళ్లడం ప్రారంభించడంతో రద్దీ ఏర్పడింది. కార్లు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి రావడంతో చిట్యాల, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద వాహనాలు బారులు తీరాయి. ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఏపీ, కర్ణాటక, మహారాష్ట్రల నుంచి హైదరాబాద్‌కు వస్తుండటంతో మిగతా 12లో..

# సంపాదకీయం

## వెలుగుదివిటీగా సాగుతోంది

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదేశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుదైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారాలను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది. 1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం. తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది. వేల సంవత్సరాల భారతీయ సామాజిక విలువలే ఆలంబనగా, సామాజిక జీవనంలో ఏర్పడిన లోటుపాట్లను అధిగమిస్తూ, జీవన విధానంలో దృఢత్వం, సమాజం కోసం అంకితమైన వ్యక్తిత్వం తో ఓ విలక్షణమైన కార్యదీక్ష కలిగిన క్రమశిక్షణాయుత సమూహం ఆరెస్సెస్ సొంతం. అందుకే, కాలగమ నంలో అవరోధాలను, అణచివేతలను అధిగమిస్తూ... ప్రతికూల పరిస్థితుల్లో సైతం తన ప్రాబల్యాన్ని విస్తరిస్తూ, భారతీయ సంస్కృతిలోని సనాతన మూలాల నుంచి జాతీయవాద భావనతో ఆవిర్భవించి, మానవతా వాదాన్ని ఆవిష్కరిస్తోంది. దేశభక్తి అంటే జెండా ఎగరేయడం, దేశభక్తి గీతాలు పాడడం, ఐక్యత ప్రతిజ్ఞ చేయడం కాదని, ఈ స్ఫూర్తి మన ప్రవర్తనలో ప్రతిబింబించి, సమాజంలో పరివర్తనకు బీజాలు వేయాలన్నది ఆరెస్సెస్ లక్ష్యం. సమాజంలో అన్ని వర్గాల ప్రజలతో అరమరికలు లేకుండా కలిసి పనిచేసే అలవాట్లను ఆర్ఎసెస్ నేతలు ప్రేరేపించారు. ఈ స్ఫూర్తి కారణంగానే వందలాది సంఘ్ ప్రేరేపిత సంస్థలు భారతదేశ మంతటా పనిచేస్తున్నా ఎక్కడా అవినీతి, బంధుప్రీతి ఆరోపణలు చెలరేగడం కనిపించదు. పైగా, వాటి పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపిస్తుంది. కులం, వర్గం, మతం, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు సమైక్యంగా ఉండాలని మాటలు చెప్పడం కాకుండా, ఆచరణలో ఆ విధంగా జీవించే వాతావరణం ఏర్పాటు చేయడంలో ఆరెస్సెస్‌ను మించిన మరో సంస్థ లేదని చెప్పవచ్చు. అందుకే రాజకీయాల పరిధిని మించి చూడలేని రాహుల్ లాంటి వారికి ఆరెస్సెస్ కార్యపద్ధతి అర్థం కాదు. దేశ ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని చూస్తేనే ఈ సంస్థ సిద్ధాంతం అవగతమవుతుంది. ఆవిర్భావం నుంచి రాజకీయ అధికారం కోసం కాకుండా 'వ్యక్తి నిర్మాణం' కేంద్రంగా, ప్రజలందరి శ్రేయస్సు కోసం ఆరెస్సెస్ పనిచేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి, సహాయ కార్యక్రమాలను నిర్వహించడానికి, పేద పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు అందించడానికి, వృద్ధులకు సేవ చేయడానికి స్వయం సేవక్‌లు అందించే సేవలలో వివక్ష మచ్చుకైనా కనిపించదు. ఇంతటి ఉదాత్త ఆశయంతో పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ పట్ల ఏహ్య భావంతో రాహుల్ నోరు పారేసుకుంటున్నారు. బిజెపితో కలిసి అని నిందిస్తున్నారు. ఇలాంటి నిందలతో అధికారంలోకి రావాలనుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం అని తెలుసుకోవాలి.

# నేపాల్ అతలాకుతలం

మొదటిపేజీ తరువాయి..

అనేక జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసి, ప్రకృతి విపత్తులు సంభవించే అవకాశం ఉందని నేపాల్ వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది. హనుమంతే, మనోహర, ధోబి ఖోలా, బిష్ణుమతి, నక్కు, బాలు□ నదులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని వాతావరణ శాఖ నివేదించింది. వరదలు రోడ్డు పక్కన ఉన్న ప్రాంతాలకు




చేరుకుని నివాసాలలోకి ప్రవేశించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. వరద ప్రమాదం ఉన్నందున నివాసితులు, వాహనదారులు నది ఒడ్డున ప్రయాణించకుండా ఉండాలని కోరారు. సున్సారి, ఉదయ్‌పూర్, సప్తరి, సిరాహా, ధనుషా, మహొత్తరి, సర్లాహి, రౌతాహత్, బారా, పర్సా, సింధూలి, డోలాఖా, రమేచాప్, సింధుపాల్‌చోక్, కవ్రేపలన్‌చోక్, మలిత్‌పూర్, మలిత్‌పూర్, మాలిత్‌పూర్, వంటి అనేక జిల్లాల్లో వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఎక్కువగా ఉందని అంచనాలు సూచిస్తున్నాయి. ఈ సంవత్సరం నేపాల్ సగటు కంటే ఎక్కువ వర్షపాతానికి ముందుగానే సిద్ధమైంది, కానీ వర్షపాతం మారిపోయింది. వర్షాకాలం సాధారణంగా జూన్ నుండి సెప్టెంబర్ చివరి వరకు ఉంటుంది, కానీ తిరిగి సక్రియం కావడం వల్ల ఉపసంహరణ దశలో కూడా వర్షాలు కురుస్తాయి. పశ్చిమబెంగాల్ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ వదరల కారణంగా ఎంతో మంది మృతి చెందారు. భీకర వానలు, వరదలు బెంగాల్‌ను కుదిపేశాయి. ఉత్తర బెంగాల్‌లో ప్రకృతి విలయానికి 17మంది మృతి చెందారు. డార్జిలింగ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. దుధిలాలో బాల్‌సమ్ నది మహోగ్రరూపం దాల్చింది. దీంతో వంతెన తీవ్ర స్థాయిలో దెబ్బతింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లన్ని పూర్తిగా ధ్వంసం అయ్యాయి. వరదలతో డార్జిలింగ్‌లో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించింది. ప్రభావిత ప్రాంతాల్లో సీఎం మమత రేపు పర్యటించనున్నారు.మరోవైపు డార్జిలింగ్ బ్రిడ్జి ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డార్జిలింగ్ ప్రకృతి విపత్తుపై కేంద్రం సహాయక చర్యలు చేపడుతుందని, బాధితులకు కేంద్రం అన్నివిధాలా అండగా ఉంటుందని చెప్పారు ప్రధాని. ఈ భారీ వర్షాలతో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ ప్రాంతం అతలాకుతలమైంది. కొండచరియలు విరిగిపడటంతో పాటు వరద ముంచెత్తటంతో 17మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గల్లంతయ్యారు. వరద ఉధృతికి బాలసన్ నదిపై సిలిగురి-మిరిక్‌లను కలిపే కీలకమైన ధుదియా వంతెన కూలిపోయింది. కూచ్‌బిహార్, జల్పాయ్‌గురి, అలిపురద్వార్ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. రబిజోరా దగ్గర వరద ఉధృతితో కాలింపాంగ్-డార్జిలింగ్ మార్గాన్ని మూసేశారు. కనోరేషన్ బ్రిడ్జి మీదుగా సిక్కిం, డార్జిలింగ్ కొండప్రాంతాలకు కనెక్టివిటీ కట్ అయింది.

మరోవైపు కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల పొరుగుదేశం భూటాన్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నదీ పరివాహ ప్రాంతాల్లో ఆకస్మిక వరదల కారణంగా వేలమంది ప్రజలు వరదల్లో చిక్కుకుపోయారు. దీంతో అక్కడి ప్రజలకు సహాయం అందించేందుకు భారత సైన్యం రంగంలోకి దిగింది. భూటాన్ అధికారులు, భారత సైనికులు సంయుక్తంగా చేపట్టిన సహాయక చర్యల్లో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భూటాన్ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల ప్రతికూల వాతావరణం ఏర్పడి బాధితులను తరలిస్తున్న భూటాన్ హెలికాప్టర్ పని చేయకపోవడంతో ఆ దేశం భారత్‌ను అత్యవసరం సాయం కోరిందని అధికారిక వర్గాలు వివరించాయి. దీంతో వెంటనే స్పందించిన భారత్ సైన్యం వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా తరలించింది.

ఇలాం జిల్లాలోని సూర్యోదయ మునిసిపాలిటీలోని మానేభంజ్యాంగ్‌లో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, పటేగాన్, మాన్సేబుంగ్, డ్యూమా, ధుసుని, రత్మటే, ఘోసాంగ్ ప్రాంతాల్లో మరో తొమ్మిది మంది మరణించారని పోలీసులు తెలిపారు. నేపాల్‌లోని ఏడు ప్రావిన్సులలో కోషి, మాధేస్, బాగ్మతి, గండకి, లుంబిని ఐదు ప్రావిన్సులలో రుతుపవనాలు ప్రస్తుతం చురుగ్గా ఉన్నాయి.నేపాల్ సైన్యం సహాయక చర్యల కోసం దళాలను మోహరించి, హెలికాప్టర్‌ను పంపింది. అయితే ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రయత్నాలు దెబ్బతింటున్నాయి. భారీ వర్షాలు, మరిన్ని వర్షపాతం హెచ్చరికల తర్వాత నదులు ఉప్పొంగుతూనే ఉండటంతో ఖాట్మండు లోయలోని వరద మైదానాల నుండి నివాసితులను తరలించడానికి వారిని మోహరించారు. బాగ్మతి,

# నేటి నుంచి పెరగనున్న సిటీ బస్సుల్లో ఛార్జీలు



మొదటిపేజీ తరువాయి..

రూ.10 అదనంగా ఛార్జీలు పెరగనున్నాయి. మెట్రో డీలక్స్, ఎలక్ట్రిక్-మెట్రో ఏసీ సర్వీసుల్లో అయితే మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి చివరిదాకా రూ.10 అదనంగా ఛార్జీని వసూలు చేయనుంది. పెరిగిన బస్సు ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది.ప్రస్తుతం సిటీ బస్సు మొదటి స్టేజ్ వరకు చార్జీ రూ. 10గా ఉంటే ఇప్పుడు దానిపై మరో రూ. 5 పెంచడంతో అది రూ. 15 చేరింది. నాలుగో స్టేజీ నుంచి అదనంగా రూ. 10 వసూలు చేయనుంది. అంటే రూ.20 నుంచి రూ.30 పెరగనుంది. మహాలక్ష్మి ఉచిత ప్రయాణం వచ్చాక రోజుకు 26 లక్షల మంది ప్రయాణిస్తున్నట్లు అంచనా. గతంలో 11 లక్షల వరకు ప్రయాణించేవారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్‌లు, టీ-24 టికెట్ చార్జీలు పెంచిన ఆర్టీసీ.. ఇప్పుడు ప్రయాణికులపై భారం మోపడానికి సిద్ధమైంది.కాగా హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 2,800 బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు 30వేల ట్రిప్పులు కొనసాగుతున్నాయి. 25 డిపోలున్నాయి. 265 ఎలక్ట్రిక్ బస్సులున్నాయి. ఈ ఏడాది మరో 275 రానున్నాయి.2027 నాటికి 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సుల కోసం 19 డిపోల్లో ఛార్జింగ్ కోసం హెచ్‌టీ కనెక్షన్లు కావాలి. కొత్త, డిపోలు, ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వీటన్నింటికీ కలిపి రూ.392 కోట్ల మేర వ్యయం అవుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ఆర్థిక భారాన్ని మోయలేక సిటీ బస్సుల ఛార్జీని పెంచినట్లు ఆర్టీసీ స్పష్టం చేసింది.

# ఆర్టీసీ ఛార్జీలు పెంపు దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి..

పన్నిన కుట్ర అని కేటీఆర్ విమర్శించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో తెలంగాణ ప్రజలు అల్లాడుతున్న సమయంలో బస్సు ఛార్జీల పెంపు వారి నెత్తిన పిడుగులాంటిదని కేటీఆర్ అన్నారు. ప్రతి నిత్య ప్రయాణికుడిపై నెలకు కనీసం రూ.500 అదనపు భారం పడుతుందని.. బడుగుజీవులు, దినసరి కూలీలు ఆర్టీసీ ఛార్జీల పెంపుతో ఎలా బతకాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు, టీ24 టిక్కెట్ ఛార్జీలు ను పెంచింది చాలదన్నట్టు, రెగ్యూలర్ ఛార్జీపై ఏమాత్రం కనికరం లేకుండా 50 శాతం ధరలను పెంచడం సీఎం రేవంత్ రెడ్డి అసమర్థ, అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనం అని కేటీఆర్ మండిపడ్డారు. రాజధాని హైదరాబాద్ వాసుల నడ్డివిరిచేలా ప్రతి నిత్యం దాదాపు కోటి రూపాయల భారాన్ని ప్రజలపై మోపాలని చూస్తున్న రేవంత్రెడ్డి జంట నగరాల ప్రజలపై కక్ష పెంచుకుంటున్నారని వ్యాఖ్యానించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జంటనగరాల్లో కాంగ్రెస్ ని ప్రజలు పూర్తిగా తిరస్కరించారనే కసితోనే రేవంత్ రెడ్డి ప్రతీకార చర్యలకు



దిగుతున్నారని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉచిత బస్సు పథకంతో రాష్ట్ర ఆర్టీసీ సంస్థను దివాళా తీయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూస్తోందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వలన రాష్ట్ర ప్రగతి రథచక్రాలే కాదు, చివరికి ఆర్టీసీ ప్రగతి రథచక్రాలు సైతం ధ్వంసం చేసిన పాపం సీఎం రేవంత్ రెడ్డితో పాటు, కాంగ్రెస్ సర్కారును కుప్పకూల్చే వరకూ వెంటాడుతుందని హెచ్చరించారు.

## నిర్లక్ష్యం వహిస్తే లైసెన్స్ రద్దు

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఇకపై తగిన మూల్యం చెల్లించక తప్పదు. చలాన్ పడితే పోలీసులు ఆపినప్పుడు చూద్దాంలే అనుకుంటే కుదరదిక. ఇక నుంచి 45 రోజుల్లోగా కట్టేయాలి. లేదా మీ తప్పేమీ లేకుంటే అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుంది. అంతకుమించి ఆలస్యం చేస్తే మీ వాహనాన్ని అధికారులు స్వాధీనం చేసుకోవచ్చు. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ కాకపోవచ్చు. వెహికల్‌పై ఐదుకు మించి చలాన్లు ఉంటే ఏకంగా లైసెన్సే రద్దవ్వచ్చు. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణా శాఖ పైన వివరించిన కీలక సవరణలను ప్రతిపాదించింది. గతంలో చలాన్లపై చర్యల అంశం సవివరంగా లేకపోవడం వల్ల కొత్తగా పలు కఠిన నిబంధనల్ని కేంద్ర రవాణా శాఖ తీసుకొచ్చింది. ఈ మేరకు ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం తదితర అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. రూల్స్‌ను ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడు రోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.కేంద్ర రవాణా శాఖ ప్రతిపాదించిన ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే దిల్లీలో రహదారి రవాణా మంత్రిత్వశాఖలోని అదనపు కార్యదర్శికి పంపవచ్చని కేంద్రం తెలిపింది. %ఎశీఎఎవతీం-ఎశీతీష్ట్రప్రఎస్త్రశీజ.ఱఅ% కు ఈ-మెయిల్ కూడా చేయొచ్చని స్పష్టం చేసింది.

## నవంబర్ 22లోపు అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలో ఎన్నికల సంఘం బృందం బీహార్‌లో పర్యటించింది.ఒకట్రెండు దశల్లోనే ఎన్నికలు నిర్వహించాలని పొలిటికల్ పార్టీలు ఈసీ దృష్టికి తీసుకెళ్లాయి. ఒకే విడతలో పోలింగ్ నిర్వహించాలని జేడీయూ కోరింది. ఐతే ఎన్ని దశల్లో పోలింగ్ నిర్వహించాలనే అంశంపై త్వరలో నిర్ణయం ప్రకటిస్తామన్నారు సీఈసీ జ్ఞానేష్ కుమార్. నవంబర్ 22 లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. ఆ దిశగా ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. బీహార్ ఓటర్ల తుది జాబితాను ఈసీ విడుదల చేసింది. అనర్హులను ఓటర్లపై జాబితా నుంచి తొలగించామన్నారు సీఈసీ . బీహార్ ఓటర్లు ఆ జాబితాను స్వాగతించారన్నారు.తుదిజాబితాపై రాజకీయాల పార్టీలకు ఏవైనా అభ్యంతరాలుంటే ఎన్నికల



అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. 12 వందల మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయింమన్నారు ఈసీ . తొలిసారి ఈవీఎం బ్యాలెట్ షీట్‌పై అభ్యర్థుల ఫోటోలు, ఎన్నికల గుర్తును కలర్ ఫోటోలతో పాటు, అభ్యర్థుల సీరియల్ నెంబర్లను పెద్దగా ముద్రిస్తామన్నారు. పౌరసత్వం, డేటా ఆఫ్ బర్త్‌కు ఆధార్ సాక్ష్యం కాదని సీఈసీ జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. బీహార్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు 17 కొత్త కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఆదివారం ప్రకటించారు. ఈ చర్యలు రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడమే కాకుండా భవిష్యత్తులో దేశవ్యాప్తంగా అమలు చేయడానికి నమూనాలుగా ఉపయోగపడతాయని ఆయన అన్నారు. "బీహార్‌లో 17 కొత్త కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయబడ్డాయి.. కొన్ని ఎన్నికల నిర్వహణలో.. మరికొన్ని కౌంటింగ్‌లో అమలు చేయబడతాయి" అని జ్ఞానేష్ కుమార్ అన్నారు.

కాగా.. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.2025 నవంబర్ 22తో ముగుస్తుంది .అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహించింది ఈసీ. గతంలో బీహార్‌లో మూడు, ఐదు విడతల్లో పోలింగ్ నిర్వహించిన సందర్భాలున్నాయి. ఒకే విడత పోలింగ్ జరపాలని జేడీయూ కోరగా.. రెండు, మూడు దశల్లో నిర్వహించాలని మిగతా పార్టీలు కోరాయి. ఎన్ని దశల్లో నిర్వహించాలనే అంశంపై త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేసింది ఈసీ. బీహార్ ఎన్నికల పరిశీలకులుగా 470 మంది అబ్జర్వర్లను నియమించింది.అక్టోబర్ 28న ఛత్ పండగ ఉండటంతో.. అక్టోబర్ 31 తర్వాత తొలి దశ నిర్వహించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.


## దగ్గుమందుపై తెలంగాణ ఉక్కుపాదం..

మొదటిపేజీ తరువాయి..

కొరడా ఝులిపించింది. రాష్ట్రంలోనూ ఇకపై కోల్డ్రిఫ్ సిరప్ వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు పేర్కొంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కోల్డ్రిఫ్ సిరప్ తాగడం వల్ల చిన్నారులు చనిపోవడంతో, ముందు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్న డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. తమిళనాడు రాష్ట్రంలోని %ంతీవ-ఖఅ% ఫార్మా కంపెనీ తయారు చేసిన ఈ కోల్డ్రిఫ్ సిరప్ తాగడం వల్ల రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో సుమారు 12 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చిన్నారుల పాలిట ప్రాణాపాయంగా పరిణమించిన ఈ దగ్గుమందును ఇకపై రాష్ట్ర ప్రజలు వాడొద్దని.. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలంగాణ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. కాగా తమిళనాడు ప్రభుత్వం కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌ను పరీక్షించగా అందులో 48.6 శాతం డైథిలిన్ గ్లైకాల్ ఉన్నట్లు తేలింది. ఇది అనుమతించదగిన పరిమితి 0.01 శాతం కంటే చాలా ఎక్కువగా ఉంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రలలో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ సేవించిన తర్వాత చాలా మంది పిల్లలు మరణించారు. డైఇథిలీన్ గ్లైకాల్ ( ఇథిలీన్ గ్లైకాల్ అనేవి రంగులేని, వాసన లేని ద్రవాలు, తీపి రుచి కలిగి ఉంటాయి. బ్రేక్ ఫ్లూయిడ్స్, ఇంక్స్, పెయింట్స్, కూలెంట్లు, యాంటీఫ్రీజ్ ద్రావకాల ఉత్పత్తి వంటి పారిశ్రామిక అనువర్తనాల్లో వీటిని ప్రధానంగా ఉపయోగిస్తున్నప్పటికీ, కొన్ని ఔషధ కంపెనీలు వాటి తక్కువ ధర కారణంగా వాటిని మందులలో కల్తీగా ఉపయోగిస్తున్నాయి. డైథిలిన్ గ్లైకాల్ మానవ శరీరంలో విషంగా పనిచేస్తుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది,

# సింగరేణి సంస్థను కాపాడిన మహానుభావుడు స్వర్గీయ కాకా వెంకటస్వామి

**మంచిర్యాల, 5, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి కార్మిక బంధు స్వర్గీయ కాకా వెంకటస్వామి 96 వ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తరపున ఆదివారం ఆ మహానేతకు వినమ్రంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దివంగత నేత కీర్తిశేషులు మాజీ కేంద్ర మంత్రి, కాకాగా ప్రేమతో అందరు పిలిచే గడ్డం వెంకటస్వామి కి సింగరేణి కంపెనీ కి, కార్మిక వర్గానికి విడదీయలేని అనుబంధం ఉన్నదన్నారు. 1994-96 ప్రాంతంలో సింగరేణి సంస్థ ఖాయిలా పడ్డ పరిశ్రమ (బిఐఎఫ్ఆర్) జాబితాలోకి లోకి వెళ్ళినపుడు సింగరేణి సంస్థను కాపాడేందుకు ఆయన ఎనలేని కృషి చేశారని, నష్టాల ఊబిలో ఉన్న సింగరేణి సంస్థ ను కాపాడేందుకు కార్మికుల జీవితాలు రోడ్డున పడకుండా, ప్రణాళిక బద్ధంగా పని చేసి అప్పటి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సింగరేణి సంస్థకు దాదాపు 500 కోట్ల కు పైగా ప్రత్యేక మానిటోరియం ఇప్పించి లక్ష మందికి పైగా ఉన్న సింగరేణి ఉద్యోగులకు భద్రత కల్పించారన్నారు. అంతే కాకుండా చెన్నూరు నియోజిక వర్గంలోని జైపూర్ లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అప్పటి ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్ సింగ్ పై ఒత్తిడి తెచ్చి కాకా కృషి తోటే ప్రస్తుతం సింగరేణి ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్‌ను అక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్దపల్లి ఎంపిగా 7 సార్లు తన విజయానికి కృషి చేసిన తన పార్లమెంట్




పరిధిలో అధిక శాతం ఉన్న సింగరేణి ఉద్యోగులకు, కోల్ ఇండియా బొగ్గు గని కార్మికులకు 3వ బెనిఫిట్‌గా కోల్ మైన్స్ పెన్షన్ పథకం ఉండాలని, కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి కోల్ మైన్స్ పెన్షన్ స్కీం -1998లో అగ్రిమెంట్ చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. కానీ నాడు చేసుకున్న ఒప్పందం మేరకు ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి మార్కెట్‌లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్‌ను రివ్యూ చేయాలని పెన్షన్ ఒప్పందంలో ఉన్న గత 26 సంవత్సరాల నుంచి బొగ్గు మాజీ ఉద్యోగులకు పెన్షన్ పెంపుదలకు నోచుకోకపోవడం చాన బాధాకరమైన విషయం అని అన్నారు. కాకా చనిపోకుండా ఉండి ఉంటే బొగ్గు గని ఉద్యోగుల పెన్షన్ పెంపుదల విషయం, వైద్య సౌకర్యాలు, గ్రాడ్యుటీ పెంపుదల అంశాల్లో విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వారని అభిప్రాయ పడ్డారు. కాకా వెంకటస్వామి మనవడైన ప్రస్తుతము పెద్దపల్లి ఎంపి గడ్డం వంశి కృష్ణ ఇప్పటికైనా పార్లమెంట్‌లో బొగ్గు పెన్షన్ దారుల పెన్షన్ పెంపుదల కోసం మాట్లాడడం పట్ల యావత్ బొగ్గు పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, భవిష్యత్తులో బొగ్గు పెన్షన్ దారులకు 50 శాతం కరువు భత్యం తో కూడిన పెన్షన్ పెంపుదలకు ఇతర విశ్రాంత బొగ్గు ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని, కాకా గారి 96వ జయంతి సందర్భంగా ఎం.పి వంశీ కృష్ణకు సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులు సవినియంగా విజ్ఞప్తి చేస్తున్నారని తెలిపారు. కాకా వెంకటస్వామి మరణం యావత్ కార్మిక వర్గానికి తీరని లోటని, స్వర్గీయ కాకా వెంకటస్వామి అమర్ హై, సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారుల ఐక్యత వర్ధిలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి కారణంగా సోమవారం ప్రజావాణి రద్దు

### కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 5, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున, సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం నిలిపివేస్తున్నామని, కోడ్ ముగిసిన తర్వాత యథావిధిగా తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.

## శ్రీరాంపూర్ ఏరియాలో మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) 96 జయంతి వేడుకలు







**మంచిర్యాల, 5, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో ఆదివారం మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) 96 జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్పి-ఓసిపి గని ప్రాంగణంలో జయంతి వేడుకలను ఐఎన్టియుసి యూనియన్ సెంట్రల్ కార్యదర్శి వంశీ, సింగరేణి శ్రీరాంపూర్ బిసి సంఘం ఏరియా సెక్రటరీ బరపాటి మారుతిల ఆధ్వర్యంలో కాకా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. అలాగే ఘనంగా కాకా జయంతి ఉత్సవాన్ని శ్రీరాంపూర్ ఏరియా, నస్పూర్ పట్టణంలో కాకా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్‌లోని సాయి అందుల దృష్టి పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లను పంపిణి చేశారు. అనంతరం సీసీసీ కార్నర్ వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అ సందర్భంగా పలువురు కాకా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలలో మంచిర్యాల జిల్లా యుత్ కాంగ్రెస్ సెక్రటరీ తోకల సురేష్ యాదవ్, ఇండ్ల కిరణ్, కుక్క తిరుపతి, లక్ష్మణ్, ప్రవీణ్, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో ఘనంగా మాజీ ఎంపీ గుడిసెల వెంకటస్వామి 96వ జయంతి



**వాంకిడి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఆదివారం రాష్ట్ర బొగ్గు గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తండ్రి మాజీ ఎంపీ గుడిసెల వెంకటస్వామి 96వ జయంతిని ఘనంగా నిర్వహించారు. భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్దార్థ యువజన సంఘం, ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ తండ్రి మాజీ ఎంపీ గుడిసెల వెంకటస్వామి 96వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందనీ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ గుడిసెల వెంకటస్వామి ఏడుసార్లు పార్లమెంట్ సభ్యులు గాను, రెండుసార్లు ఎమ్మెల్యే గా ను కొనసాగిన బలమైన దళిత సమాజ నాయకుడని అన్నారు. నాలుగు సార్లు పెద్దపెల్లి ఎంపీగా ను మూడుసార్లు సిద్దిపేట ఎంపీ గాను పనిచేశారని అదేవిధంగా రెండుసార్లు ఎమ్మెల్యే గాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పనిచేశానని ఇలాంటి గొప్ప నాయకులతో వాంకిడి మండలం తో అవిన భావ సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. బౌద్ధ సమాజ్ పెద్దలు దుర్గం లక్ష్మణ్, దుర్గాజీ నారాయణ దుర్గే లాంటి ఈ ప్రాంత నాయకులతో బలమైన సంబంధాలు కలిగి ఉండి ఈ ప్రాంత అభివృద్ధికి పని చేశారని భారతీయ బౌద్ధ మహాసభ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రేలు అన్నారు.

ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, మండల అంబేత్కర్ సంఘం కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండురంగ జాడే, బౌద్ధ సమాజ్ కార్యదర్శి ప్రతాప్ రాంటికే, సిద్దార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్, కొయ్యల మహేష్, నాయకులు విట్టల్, సంజీవ్, సంతోష్, వెంకటి, దయానంద్, తిరుపతి, ప్రశాంత్ , రమేష్, నూతన్, బుద్ధజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆరే మరాఠా నూతన కార్యవర్గం ఎన్నిక..





**బోథ్, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) :** ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక గంగారెడ్డి గార్డెన్ లో ఆదివారం మండల ఆరే మరాఠ నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు దశరథ్ పాటిల్ బోస్లే ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అనంతరం ఈ సమావేశంలో సంఘం సంక్షేమం భవిష్యత్ కార్యాచరణ పై అనుసరించవలసిన విషయాలను చర్చించినట్లు సంఘం సభ్యులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా సంఘం అధ్యక్షులు దశరథ్ పాటిల్ భోస్లే నూతనంగా ఏర్పడిన కమిటీకి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇచ్చోడ పట్టణ ఆరే మరాఠ సంఘం అధ్యక్షులుగా సాయికిరణ్ జాధవ్, ప్రధాన కార్యదర్శి గా పౌడే అనిల్, ఉపాధ్యక్షులుగా సుభాష్ పాన్పట్టే, పరమేశ్వర్ షిండే, థోరె తానాజీ, అశోక్ భోస్లే లు, జాయింట్ సెక్రెటరీలుగా చంద్రకాంత్ కదం,డుక్రె శ్యామ్, దినేష్ గైక్వాడ్, కదం శంకర్ లు, కోశాధికారులుగా జ్ఞానేశ్వర్ గైక్వాడ్, మెండల్కర్ లక్ష్మణ్ లు, పబ్లిసిటీ సెక్రెటరీగా రాము జాధవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా సాయి లాండ్గే,శుభం పాన్పాట్టే, సుమిత్ డుక్రె, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా సాయికృష్ణ పాన్పాట్టే, గాడ్గే జ్ఞానేశ్వర్, సందీప్ కదం, అశోక్ చౌహన్, అక్షయ్ సూర్యవంశీ, శివ భోస్లే లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తధానంతరం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సాయికిరణ్ జాధవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలుపుతూ తనకు ఇచ్చిన బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తానని, మరాఠా సమాజం సంక్షేమం, అభ్యున్నతి కోసం నిస్వార్థంగా పాటుపడతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుల పెద్దలు శంకర్ పాటిల్ ఖరే,సూర్యకాంత్ పాటిల్ చౌహన్, డాక్టర్ మనోహర్ పాటిల్ డుక్రె, సుదర్శన్ పాటిల్ కదం, అరుణ్ పాటిల్ అగ్లవే, కోండిరాం పాటిల్ కదం, కిషన్ పాటిల్ షిండే,గంగాధర్ పాటిల్ షిండే, గంగాధర్ పాటిల్ లాండ్గే, శివరాం పాటిల్ మోరె,జ్ఞానోబా పాటిల్ కదం, పెద్ద ఎత్తున ఇచ్చోడ మరాఠి కులస్థులు తదితరులుపాల్గొన్నారు.

## తాండూర్‌లో ఘనంగా కాక వెంకట్ స్వామి 96వ జయంతి వేడుకలు



**తాండూర్ అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చెన్నూరు ఎమ్మెల్యే మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ఆదేశానుసారంగా తాండూరు మండలంలోని ఐ.బి చౌరస్తాలో తాండూరు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాక వెంకట్ స్వామి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాక వెంకటస్వామి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు. పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికే తన రాజకీయ జీవితం అంకితం చేశారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఆయన చూపిన కృషి అమోఘం. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారార్థం ఆ సమయంలో ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు ని కలసి నిధులు సమకూర్చి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారు. అలాగే హైదరాబాద్‌లో గుడిసెలలో నివసిస్తున్న సుమారు 70 వేల నిరుపేద కుటుంబాలకు గృహపట్టాలు మంజూరు చేయించడం ఆయన గొప్ప సేవ చేశానన్నారు.. ఈ కార్యక్రమంలో తాండూరు మండల సీనియర్ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహేందర్ రావు సహకార సంఘం మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్, సహకార సంఘ వైస్ చైర్మన్ కదారి రత్నాకర్ రావు, సహకార సంఘం డైరెక్టర్ సూరం దామోదర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఎండి జుబేర్, యూత్ కాంగ్రెస్ తాండూర్ ప్రెసిడెంట్ పెట్టం విష్ణు కళ్యాణ్ మాజీ సర్పంచ్ సుభాష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్, మామిడాల రాజేశం , మాసాడి తిరుపతి, సుందిళ్ల భూమయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్ట శ్రీను, కృష్ణపెల్లి లక్ష్మణ్, తాండూరు టౌన్ ప్రెసిడెంట్ సింగారావు శ్రీధర్, ముడిమడుగుల సురేష్, పెద్ద బోయిన రవి, సింగారం రఘు, కామిణి శ్రీనివాస్, ఆదమ్ ఖాన్,సర్వర్ బేగ్, ఎండి.గౌస్, ముష్క సాగర్, ఆకుల వెంకటేష్, ఎండి అసిఫ్, కోరాల శంకర్, రాజేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచిర్యాల హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (ఎపిటి) 2.0 సేవలు






**మంచిర్యాల, 5, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (ఎపిటి) 2.0 సేవలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఇండియా పోస్ట్ తన కొత్త సాఫ్ట్‌వేర్ సిస్టమ్, అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (ఎపిటి) 2.0ను ప్రారంభించింది, దీనిని డి.ఓ పి.ఐటి ఆధునీకరణ ప్రాజెక్ట్ 2.0లో భాగంగా, పోస్టల్ అలాగే ఆర్థిక సేవలను ఒకే, వినియోగ దారు-స్నేహపూర్వక ప్లాట్‌ఫామ్‌లో అనుసంధానించడానికి ఉద్దేశించబడింది. ఈ కొత్త వ్యవస్థ సేవలు ఏకీకృత వీక్షణను అందిస్తుంది, డిజిటల్ క్యుఆర్ కోడ్ చెల్లింపులకు మద్దతును ఇస్తుంది. గ్రామీణ పోస్టాఫీసుల కోసం అంతర్గత మొబైల్ యాప్ ద్వారా వ్యాసాల డెలివరీ కోసం రియల్-టైమ్ నవీకరణలను అనుమతిస్తుంది. పోస్టల్ నెట్‌వర్క్ అంతటా సామర్థ్యం, వేగం, భద్రత మరియు మొత్తం కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యం ఈ ఎపిటి 2.0 ముఖ్య లక్షణాలు, ప్రయోజనాలు.

ఇది ఎలా పనిచేస్తుందనే విషాయల ప్రకారం ..అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ సిస్టమ్ వివిధ పోస్టల్, ఆర్థిక కార్యకలా పాలను ఒకే ప్లాట్‌ఫామ్‌పైకి అనుసంధానిస్తుంది, వేగాన్ని మెరుగుపరు స్తుంది అలాగే కస్టమర్ వేచి ఉండే సమయాన్ని తగ్గిస్తుంది. ఇది 1.64 లక్షలకు పైగా పోస్టల్ ఆఫీసులు, మెయిల్ ఆఫీసులు, అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లను సురక్షితమైన, రియల్-టైమ్ డిజిటల్ నెట్‌వర్క్ ద్వారా కలుపుతుంది. అంతర్గత మొబైల్ యాప్ ద్వారా పోస్టల్ ఉద్యోగులు డిజిటల్ చెల్లింపులను నిర్వహించవచ్చు, సంతకాలను సంగ్రహించ వచ్చు, కథన స్థితిగతులను నేరుగా వారి మొబైల్ ఫోన్‌ల నుండి నవీకరించవచ్చు.

**ఇంటిగ్రేటెడ్ సర్వీస్ ప్లాట్‌ఫామ్........** ఎపిటి 2.0 పోస్టల్ మరియు ఆర్థిక సేవలను ఒకే, సురక్షితమైన, క్లౌడ్-ఆధారిత వ్యవస్థగా మిళితం చేస్తుంది, ఇది బహుళ పాత విండోలను భర్తీ చేస్తుంది. డిజిటల్ చెల్లింపులను పరిశీలిస్తే, కస్టమర్లు ఇప్పుడు పోస్టల్ ఆఫీసులలో క్యుఆర్ కోడ్‌లను ఉపయోగించి డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు, నగదు రహిత భారతదేశాన్ని ఇది ప్రోత్సహిస్తుంది. ఇక గ్రామీణ ప్రాంతాలకు మొబైల్ టెక్నాలజీ సేవలను గనిస్తే , సేవలను సులభతరం చేయడానికి, వ్యాసాల డెలివరీ కోసం డిజిటల్ సంతకాలను సంగ్రహించడానికి గ్రామీణ పోస్టల్ ఆఫీసులకు అంతర్గత మొబైల్ యాప్ (ఐఎంఏ)తో కూడిన ఆండ్రాయిడ్ ఆధారిత మొబైల్ ఫోన్‌లు అందించబడ్డాయి. ఈ వ్యవస్థ పోస్టల్ వ్యాసాల డెలివరీ కోసం రియల్-టైమ్ నవీకరణలను అందిస్తుంది. సాఫ్ట్‌వేర్ కస్టమర్-స్నేహపూర్వకంగా ఉండేలా రూపొందించబడింది, సేవలను వేగంగా, మరింత సమర్థవంతంగా చేస్తుంది. స్మార్ట్, ఫ్యూచర్-రెడీ ఆపరేషన్స్ పేరిట వివారాల ప్రకారం ఆధునికీకరణ ప్రాజెక్ట్ ఆధునిక, హైటెక్ మరియు భవిష్యత్తు-రెడీ పోస్టల్ నెట్‌వర్క్‌ను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుని అడ్వాన్స్‌డ్ పోస్టల్ టెక్నాలజీ (ఎపిటి) 2.0 సేవలు కొనసాగుతాయి.

## ఘనంగా మాజీ కేంద్ర మంత్రి వర్యులు గడ్డం వెంకటస్వామి (కాకా)96జయంతి వేడుకలు

**దండేపల్లి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకట స్వామి 96 వేడుకలు దండేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాకా అభిమానులు మాట్లాడుతూ సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రిగా ఎదిగి పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం వెంకటస్వామి పాటు పడ్డారని అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో వెంకటస్వామి కీలకపాత్ర పోషించారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం వెంకటస్వామి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అలాగే మెదరిపేట బస్టాండ్ ఆవరణలో అన్నదానం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో కాక అభిమానులు దమ్మ సునిల్,మ్యాడా దయాకర్, రాపల్లి వసంత్, కొండా నరేష్, సంతపురి రాజన్న, బొమ్మేనా మహేష్, అక్కల సురేష్, పర్శ మోహన్ దాస్, కొల్లూరి రవికుమార్, నీరటి సస్విక్, దార శ్రీనివాస్, సంతపురి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా స్వాత్మ రామాలయ వార్షికోత్సవాలు

### నేడు క్షీరంలో చంద్ర దర్శనం



**సారంగాపూర్ అక్టోబర్ 5 (ప్రజాజోతి) :** సారంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ స్వాత్మారామాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. వాకులాభరణం కేశవనాథ్, ఆదినాథ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బత్తీస్గడ్ ఖిల్లా పైన దసరా రోజున జెండానెగరవేసి కీర్తనలను ఆలపించి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. దసరా నుండి ఐదు రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో భాగంగా కోజగిరి పౌర్ణమిని పురస్కరించుకొని సోమవారం అర్ధరాత్రి పాలలో చంద్ర దర్శన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే ఐదు రోజులపాటు మండల కేంద్రంలోని ఆలయంలో భజన కీర్తనలు కొనసాగుతున్నాయి. జిల్లాలో ప్రధాన ఆలయం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. చివరి రోజైన మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న యువకులు



**సారంగాపూర్ అక్టోబర్ 5 (ప్రజాజోతి) :** దసరా సెలవు దినాల్లో సరదాగా గడిపే రోజుల్లో ఆలూరులో క్రికెట్ టోర్నమెంట్ ఏపీఎల్ సెకండ్ సీజన్ నిర్వహించడం జరిగింది. సాధారణంగా టోర్నమెంట్లో గెలుపొందిన యువకులకు వచ్చిన డబ్బుతో ఆనందంగా గడపడం చూసాము కానీ అందుకు విరుద్ధంగా తమకు వచ్చిన డబ్బులతో యువకులు తమ మానవత్వంతో ఒక కుటుంబానికి ఆసరాగా నిలవడం జరిగింది ఆలూరు గ్రామానికి చెందిన రే%ళి%జెర్ల చిన్న అమ్మాయి కుటుంబానికి తమ వంతు సాయంగా 6000 నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది... ఆ కుటుంబానికి. ఆలూరు బ్లాస్టర్ టీం అండగా నిలవడం జరిగింది..... ఇలాంటి మానవ దృక్పథంతో యువకులు చేసిన మంచి కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈ టోర్నమెంట్లో గెలుపొందిన ఆలూర్ బ్లాస్టర్ టీం ను అభినందించారు. ముందు ముందు మరెన్నో సేవలు చేయాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం




**ఖానాపూర్ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఖానాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం 3 ఉపాధ్యాయులను సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను మననం చేసుకోవాలన్నారు. సేవాకాలాన్ని ప్రభుత్వ పరంగా అందేవిధంగా సంఘాలు కూడా ఉపాధ్యాయుల సేవాకాలాన్ని అంకితభావాన్ని గుర్తిస్తాయని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు అన్నారుఇకనుంచి ప్రతి సంవత్సరం దసరాఅనంతరం ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆలయి బలయి కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిర్ణయించారు. ఇందులో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్, మంత్ర రాజం శ్యామకృష్ణ, లక్ష్మీనర సయ్య భూక్యా రాము, భీమలింగం మాలావత్ నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో భక్తులు తాకిడి




**దండేపల్లి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు భారీగా తరలి వచ్చారు. దసరా సెలవులు ఆదివారంతో ముగుస్తుండటంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కి కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చేరకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పౌర్ణమికి అన్ని ఏర్పాట్లు పూర్తి ఆలయంలో ఈ నెల 7 తేదీన మంగళవారం ఆశ్వయుజ పౌర్ణమి సందర్భంగా భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూ లైన్ ఏర్పాటు, ప్రతి పౌర్ణమి లాగానే అన్నదాన కార్యక్రమం నిర్వహించుటకు, లడ్డు పులిహోర ప్రసాదం, భక్తులకు తాగు నీటి వసతి కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

## సమాచార హక్కు చట్టం పై
# పోలీస్ అధికారులు అవగాహన కల్గి ఉండాలి

### – హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి





**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** సమాచార హక్కు చట్టం పై పోలీస్ అధికారులు అవగాహన కల్గి ఉండాలని తెలంగాణ హయ్యార్ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయలో ఆదివారం పోలీస్ అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహిచారు. ఈసదస్సుకు హయ్యార్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాల కృష్ణ రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని ఎలా వాడుకోవాలి,మన దగ్గరికి వచ్చిన ఆర్టిఐ పిటిషన్ కి సమాధానం ఎలా ఇవ్వాలి, తదితర విషయంపై సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

## నూతన హెూటల్, లాడ్జ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 05:** ఎర్రవల్లి మండలం బీచుపల్లి దగ్గర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిమ్మాపురం నారాయణ నాయుడు ఆహ్వానం మేరకు నారాయణ నూతన హెూటల్,లాడ్జ్ నిర్మించగా ఆదివారం రోజున హెూటల్,లాడ్జ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు పాల్గొని రిబ్బెన కట్ చేసి నారాయణ నాయుడు కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారాయణ వారికిపూలమాల, శాలువా కప్పి,ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలికంగా ప్రజావాణి రద్దు

### – జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ (టౌన్) : అక్టోబర్ 05 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా రద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాధావర్ సంతోష్ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజావాణి యథావిధిగా పునఃప్రారంభం అవుతుందనీ, జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మాజీ కేంద్ర కార్మికశాఖ మంత్రి
# గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు



**దామరగిద్ద అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండలం మల్రెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం మాజీ కేంద్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండి రమకాంత్ జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి హైదరాబాదులో ఎన్నో కార్మిక కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేసి పెన్షన్ వ్యవస్థ తెచ్చిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి కాకదని ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జాతీయ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బండి రమకాంత్ ను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో మల్రెడ్డిపల్లి శ్రీనివాసు మహేష్ సీఎం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థికి తోటి విద్యార్థులు ఆర్థిక సహాయం

### – వైద్యం కొరకు ఎదురుచూసిన శంకర్ మా వంతు సహాయం అంటూ పూర్వ విద్యార్థులు




**కొల్లాపూర్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి.** పూర్వ విద్యార్థి ఆరోగ్య పరిస్థితులు బాలేక వైద్యం చేయించుకోలేక ఎదురుచూస్తున్న సమయంలో తోటి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళన సభ ఏర్పాటు చేసి అందులో భాగంగా మా వంతు సహాయంగా అని 30 వేల రూపాయలు అందజేసిన పూర్వ విద్యార్థులు. జటపోల్ గ్రామానికి చెందిన శంకర్ 1995- 96 సంవత్సరం పెంట్లవెల్లి మండల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి. ఆర్థిక స్తోమత లేక కుటుంబ సమస్యలు భారమై ఆరోగ్య పరిస్థితి.బాలేక అనారోగ్యంతో కొట్టుమిట్టాడు బాధపడుతున్న శంకర్ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు. తోటి స్నేహితుని ఆరోగ్య పరిస్థితులు బాలేవు అని తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని తన నివాసానికి వెళ్లి ఆర్థిక సహాయం కుటుంబానికి అందించారు.

# నల్లమల్లలో గులాబీ..గయుబ్?

### – భారీగా బిజెపి, కాంగ్రెస్‌లో చేరుతున్న కార్యకర్తలు – బిఆర్ఎస్ అచ్చంపేట ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మర్రి కరిష్మా ఎక్కడ?
### – అభ్యర్థిని ప్రకటించకపోవడంతో కార్యకర్తలు పార్టీ మారుతున్నారు








**నాగర్ కర్నూల్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ఉద్యమ కారుడు గువ్వల బాలరాజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరిన విషయం విధితమే. నియోజకవర్గంలో అచ్చంపేట బి ఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని కెసిఆర్ బాధ్యతలు అప్పజెప్పిన నాటి నుండి నేటి వరకు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అభ్యర్థి దిక్కు లేక బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో మాజీ జెడ్పిటిసిల సైతం కొంతమంది కాంగ్రెస్ పార్టీలోకి, మరి కొంతమంది మాజీ ఎమ్మెల్యే గువ్వల ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో భారీగా చేరుతున్నారు. ఈ నేపథ్యంలో నల్లమల్ల ప్రాంతంలో గులాబీ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. అచ్చంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో అంతంతా మాత్రమే ప్రభావితం చేస్తున్న బి ఆర్ఎస్ దండు, లోకల్ బాడీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థి లేక పట్టించుకునే నాధుడే కరువయ్యారని తమ రాజకీయ భవిష్యత్తు.. ప్రశ్నార్థకంగా మారుతుందని వాపోతు గ్రహించిన నాయకులు కార్యకర్తలు కొంతమంది బిజెపి కొంతమంది కాంగ్రెస్లో చేరుతున్నామని పార్టీ మారిన బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు మాజీ సర్పంచ్లు పేర్కొన్నారు. ఇన్చార్జి బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కార్యకర్తలకు భరోసా కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్న నేపథ్యంలో కొంతమంది నాయకులు కార్యకర్తలు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీలో చేరుతుండగా.. మరి కొంతమంది నాయకులు మోడీ కరిష్మను మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అనుసరిస్తూ బిజెపి పార్టీలో భారీగా చేరుతున్నారు. కాగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ రెండు దశాబ్దాలుగా నల్లమల్ల ప్రాంతంలో దూకుడు స్వభావంతో ముందుకు వెళ్లే నైజాం గల వ్యవహార శైలి, అచ్చంపేట నియోజకవర్గంలో బిజెపి పార్టీలో చేరిన తర్వాత తన ఎంట్రీ తో బిజెపి పార్టీలో చేరే విధంగా యువకులకు భరోసా కల్పిస్తూ పార్టీలో ఆహ్వానిస్తున్నారు. అదేవిధంగా కేటీఆర్ జన గర్జన సభ విజయవంతమైన కూడా అభ్యర్థి లేకపోవడంతో కేటీఆర్, మర్రి కరిష్మా పనిచేయలేదని భావన వ్యక్తం అవుతుంది. కార్యకర్తలు పార్టీ మారడానికి ప్రధాన కారణం అని అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు బహటంగానే పట్టణ ప్రాంతాల్లోచర్చించుకుంటున్నారు. అచ్చంపేట నియోజకవర్గం అభ్యర్థి ప్రకటించకపోతే.. అచ్చంపేట ప్రాంతంలో బి ఆర్ఎస్ పార్టీ మూడో దశకు చేరుకోవడం ఖాయమని అచ్చంపేట ప్రాంతంలోని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా నిత్యం నియోజవర్గంలో ప్రజల సమస్యలపై అందుబాటులో ఉంటూ, అభివృద్ధి పై దృష్టి సారిస్తున్న స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీగా చేరుతున్నారు. బి ఆర్ఎస్ పార్టీ నల్లమల్లలో మనుగడ సాధించాలంటే బలమైన రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటిస్తే తప్ప అచ్చంపేటలో బి ఆర్ఎస్ పార్టీ మనుగడ సాధ్యమవుతుంది ప్రజలు సీనియర్ సిటిజన్స్ తో పాటు రాజకీయ విశ్లేషకులు పలు ప్రాంతాల్లో బహటంగా చర్చ జరుగుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం

# స్థానిక ఎన్నికల పోరుకు బీఎస్పీ సిద్ధం!

### – కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఉచ్చులో పడవద్దని బహుజనులకు పిలుపు – బహుజనుల ఆత్మగౌరవం కేవలం బీఎస్పీతోనే సాధ్యం బొల్లి కురుమయ్య



**చిన్నంబావి,మండలం అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం బహుజన సమాజ పార్టీ (బీఎస్పీ) ప్రణాళికాబద్ధంగా సిద్ధమవుతోంది. ఆదివారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో బీఎస్పీ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. స్థానిక ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక, వ్యూహారచనపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.తరువాత విలేకరుల సమావేశంలో బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బహుజనుల వ్యతిరేక పార్టీలని, ప్రజలు వాటి ఉచ్చులో పడవద్దని విజ్ఞప్తి చేశారు. "దొరల పార్టీలలో బహుజనులు గెలిచినా ఆధిపత్యం మాత్రం దొరలదే ఉంటుంది. ఈ మూడు పార్టీలు బహుజన ప్రజలను మోసం చేస్తూ ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇస్తున్నాయి. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను అధికారానికి దూరం చేయడమే వీరి లక్ష్యం" అని అన్నారు. కురుమయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్టు చెప్పడం మోసపూరితమని విమర్శించారు. "ఈ రిజర్వేషన్లు కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకు మాత్రమే వర్తిస్తాయి. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు మాత్రం ఇవి వర్తించవు. చట్టసభల్లో బహుజనుల స్వరాన్ని వినిపించాలంటే బీఎస్పీని బలపరచడం తప్ప మరో మార్గం లేదు" అని పేర్కొన్నారు."బహుజనుల ఆత్మగౌరవం, అధికారం కేవలం బీఎస్పీ ద్వారానే సాధ్యమవుతుంది. రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులను గెలిపించి పార్టీని బలోపేతం చేయండి" అని కురుమయ్య పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా కోశాధికారి దాసు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి, కార్యదర్శి జై భీమ్ శంకర్, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షురాలు పారిజాత, మధు, సిద్ధార్థ పూలే తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత
# పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### – పూర్వ విద్యార్థి శంకర్కు 30 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేత





**కొల్లాపూర్ అక్టోబర్ 5 ప్రజాజ్యోతి.** పెంట్లవెల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 1995-1996. పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు.గతంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న స్నేహితులతో ఆత్మీయులతో మా స్నేహబంధం ఆత్మీయ కలయిక పూర్వ విద్యార్థు ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు, ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయుల బోధించిన బోధనలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒక స్టేజి పైన కలుసుకొని. మిత్రులందరు కలిసి పూర్వ విద్యార్థుల గ్రూపును యాడ్ చేసుకుని అందులో అందరినీ పలకరించుకోవటం సమస్యలను పరిష్కరించుకోవడం ఆనందకరంగా ఉన్నది. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులు హాజరై. విద్యార్థులను గుర్తుపట్టిన పట్టలేని స్థాయిలో ఎదిగినారు అని ఉపాధ్యాయులు మాట్లాడారు. కాబట్టి అందరూ పూర్వ విద్యార్థులు పాల్గొనాలని మన ప్రోగ్రామ్ కు ఆరు రోజులు నిరంతరం కృషి చేసి అందరిని ఏకతాటికి తీసుకు వచ్చిన విద్యార్థులకు మరిమరి కృతజ్ఞతలు తెలియజేసిన ఉపాధ్యాయులు.కావున ప్రతి ఒక్కరికి స్థిర స్థాయిగా నిలిచిపోయే విధంగా గుర్తింపు ఉండడానికి ప్రోగ్రాం ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థులకు మెమోటల్ అందజేసి.మన ప్రోగ్రామ్ కు ఒక ప్రత్యేకత గుర్తింపు తీసుకువచ్చారు. 30 సంవత్సరాల కు చదువుతూ విడిపోయిన స్నేహితులము మళ్ళీ కలవడము ఆనందంగా ఉంది. ఉపాధ్యాయులు పాఠాలు చెబుతుంటే కిటికీలోనుంచి సినిమాలకు వెళ్లి హాజరు పట్టికలో కూడా క్లాసు టీచర్ లేనప్పుడు హాజరుదిద్దుకోవడాలు క్లాసులు జరుగుతుంటే డుమ్మాలు కొట్టడం చిన్నతనంలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని అందరితో పాలుపంచుకున్న పూర్వ విద్యార్థులు.చౌట చెరువులో స్నానాలు చేసిన గుర్తులు జటప్రోలు సముద్రంలో చేసిన స్నానాలు సామాన్య శాస్త్రం బోధించిన సత్యం ఉపాధ్యాయులు చేతి వేలు మధ్యలో పెన్ను పెట్టిన గుర్తులు సాంఘిక శాస్త్రం బోధించిన వెంకటస్వామి ఉపాధ్యాయులు పాఠాలు చదవలేదని భుజముపై కొట్టిన తీపి గుర్తులు. క్లాస్ రూమ్ లో పాటలు ఉపాధ్యాయులు బోధిస్తుంటే కిటికీలో నుంచి లక్ష్మి టాకీస్ సినిమాకు వెళ్ళిన గుర్తులు, పదవ తరగతి చదువుకునే వయసులో చేసిన అనేక చిలిపి పనులు గుర్తు చేసుకోవడానికి అందరి ఒకచోట కలుసుకొని మళ్లీ ఆ గుర్తులను గుర్తు చేసుకోవడానికి.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుంది కాబట్టి మన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనకు విద్యాబోధనలు చెప్పిన గురువులను స్టేజి పైకి ఆహ్వానించి ఉపాధ్యాయులకు సాలువ పూలదండలతో విద్యార్థులు సత్కరించడం. స్టేజి పైన విద్యార్థులు గతంలో చేసిన చిలిపి పనుల గురించి సాధించిన విజయాల గురించి ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోవడం ఉంటుంది. ఉపాధ్యాయుల ప్రసంగాలు అయిన తర్వాత ఉపాధ్యాయులకు మేము%శీ%టోలూ విద్యార్థులకు మెమోటోలు అందించడం. ఉపాధ్యాయులకు బహుకరించడం. ప్రోగ్రాంలో భోజన కార్యక్రమాలు కూడా. బగారా అన్నం. పప్పు. టమాట చెట్నీ. సాంబారు. బెండకాయ ఫ్రై. బజ్జీలు. సొంగలు. పెరుగు.బక్షాలు. చిత్రన్నం. వైట్ రైస్. వెరైటీ భోజనం కార్యక్రమాలు వచ్చిన అతిథులకు ఉంటుంది. అప్పటి విద్యార్థులు ఇప్పుడు యజమానులుగా మారారు పిల్లలు తాతలు తండ్రులు అయ్యారు కాబట్టి ఒక్కసారి మనమందరం కలుసుకొని తీపి గుర్తులను గుర్తు చేసుకోవటానికే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించటం జరిగింది ఇట్టి కార్యక్రమానికి అందరూ భాగ్యస్వాములు కావాలి.

## ఆర్ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి కాట్రపల్లిలో గులాబీ జెండా ఎగర వేయాలి

– ఎంపిటిసి క్లస్టర్ ఇన్చార్జి గజబెల్లి ప్రసాద్



**రాయపర్తి, అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థలను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణహించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి గజావెల్లి ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్ల, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, కత్తి యాకయ్య, రాంపెల్లి రాజయ్య, చేనబోయిన యాకయ్య, మొర్రి రాజేందర్ శ్రీను, గుమ్మడిరాజు వెంకన్న, బూడిద సోమయ్య, బూడిద శ్రీధర్, బూడిద యాకయ్య, కందుకూరు వెంకన్న, కందుకూరి రవీందర్, ఎండి అబ్బాస్, యాకుబ్బాష అబ్బసాలి, యాదగిరిజ యూత్ నాయకులు శ్రవణ్, అనిల్ రత్తాలు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల ఎంపీటీసీ టికెట్‌పై బిఆర్ఎస్ యువ నాయకుడు

– చింతల జైపాల్‌కు ఆశలు



**తరిగొప్పుల అక్టోబర్ 5 ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు చింతల జైపాల్ బిఆర్ఎస్ పార్టీ తరపున ఎంపీటీసీ టికెట్‌పై బలమైన ఆశలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో చురుకైన కార్యకర్తగా, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తరిగొప్పుల ఎంపీటీసీ–1 స్థానానికి బిఆర్ఎస్ పార్టీ నుండి మొత్తం ఏడుగురు అభ్యర్థులు తమ అప్లికేషన్లు సమర్పించారు. వీరిలో పద్దం సారయ్య, యాటెల్లి ఉప్పలయ్య, చింతల జైపాల్, సిరిగిరి కుమార్, దామేరా ప్రభుదాసు, భాస్కర్, సృజన్ కుమార్ ఉన్నారు. వీరిలో చింతల జైపాల్ యువ నాయకుడిగా, ప్రజల్లో చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందుతున్నారు. యువతతో మమేకమై గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న జైపాల్, పార్టీ కార్యకలాపాల్లో నిరంతరం శ్రద్ధ చూపుతున్నారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ, అవసర సమయాల్లో సహాయం అందించడంలో ముందుంటారు. పార్టీ సీనియర్ నాయకుల సపోర్ట్‌తో పాటు, మిత్ర పార్టీ నేతలతో మంచి పరిచయాలు కలిగి ఉన్న జైపాల్, తరిగొప్పుల ఎంపీటీసీ స్థానానికి బలమైన పోటీదారుడిగా కనిపిస్తున్నారు. గ్రామస్థుల దృష్టి ఇప్పుడు చింతల జైపాల్ వైపు ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన యువ నాయకుడిగా, అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న జైపాల్ మాట్లాడుతూ–రాజకీయాల్లో యువత ముందుకు రావాలి. సమాజ మార్పు కోసం, గ్రామాభివృద్ధి కోసం కొత్త ఆలోచనలు, నూతన ఉత్సాహం తీసుకురావడం యువత చేతిలోనే సాధ్యం అని తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచెయ్యాలి

– మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్





**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలంలోని 14ఎంపీటీసీ ల పరిధిలో ఎంపీటీసీ అభ్యర్థులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా మండల కేంద్రంతో పాటు తురకల సోమరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పార్టీ అవకాశాలు ఎవరికి ఇచ్చిన అంధరు కలిసికట్టుగా పనిచేసి పర్వతగిరి పరిధిలోని అన్ని ఎంపీటీసీలు గెలిచి ఎంపీపీ, జడ్పిటిసి పీఠం కైవసం చేసుకునే దిశగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రజా సంక్షేమం, ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజానాయకుడు కేఆర్ నాగరాజు నాయకత్వంలో ప్రతి అరునికి సంక్షేమ పథకాలు అందే విధంగ కాంగ్రెస్ పార్టీ వీర సైనికులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామాల్లో పనిచేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించి, కేఆర్ నాగరాజు కి అండగా నిలుస్తూ వర్ధన్నపేట నియోజకవర్గానికి భారీ ఎత్తున నిధులు ఇచ్చి పర్వతగిరి మండలానికి భారీ ఎత్తున నిధులు కేటాయించిన ఎమ్మెల్యే నాగరాజు కి మనందరం అండగా అభివృద్ధిలో భాగస్వాములు కావలి అని అన్నారు. మన అభ్యర్థులను భారీ మెజార్టీతో మండలం తరపున జడ్పిటిసి, ఎంపీపీ అన్ని గెలిపించుకొని ఎమ్మెల్యే కి కానుక ఇవ్వాల్సిందిగా కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధ్యక్షులు కుసం రామచందర్, గూగుల్ పంతు, వాగ్య నాయక్, జున్ను కనకయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ రావు, చౌద రాఘవులు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, సొసైటి డైరెక్టర్ గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండలంలో బిఆర్ఎస్ సన్నాహక సమావేశాలు



**ఆత్మకూరు, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండలంలో బిఆర్ఎస్ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తోంది. ఆదివారం ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లె, అక్కంపేట, అగ్రంపహాడు, చౌల్లపెల్లి, లింగమడుగుపల్లె, పెద్దాపూర్, కామారం, పెంచికలపేట, నీరుకుళ్ల గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థులను గుర్తిస్తూ, ఎన్నికల్లో తమ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ముఖ్య కార్యకర్తలకు సూచిస్తున్నారు. ఈ సమావేశాల్లో ఆత్మకూరు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు పెట్టినా మేమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ఏ గ్రామానికి వెళ్లినా కేసీఆర్ సంక్షేమ పథకాలు, ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని, అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంతురెడ్డి, ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని హామీ ఇచ్చి గెలిచిన ప్రకాష్ రెడ్డి ఎక్కడ తట్టెడు మట్టిపొయ్యలేదని, మొన్న పోయిన బతుకమ్మ పండక్కి చీరలిస్తా మని ఎగ్గొట్టి నోళ్ళకు ఓటు ఎలా వేస్తామని గ్రామాల్లో ఆడబిడ్డలు మండి పడుతన్నారన్నారు. అందుకే అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మండల సమన్వయకమిటీ సభ్యులు కాంతాల కేశవరెడ్డి, బొల్లబోయిన రవియాదవ్, సావురే రాజేశ్వరరావు ఆయా గ్రామాల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు



**ఆత్మకూరు, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** చిన్న తనంలో తమతో చదువుకొని, కుటుంబాలను పోషించ లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న కుటుంబాలకు, శాశ్వతంగా దూరమైన తోటి మిత్రుల కుటుంబాలను గుర్తించి చిన్న నాటి స్నేహితులు తోచినంత ఆర్థిక సహాయం అందిస్తూ సమాజంలో ఆదర్శంగా నిలిచారు. జెడ్పీఎస్ఎస్ ఆత్మకూరులో 2005–06 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు తోటి మిత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. ఆర్థికంగా వెనుకబడి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను గుర్తించి సాయం చేశారు. గుడెప్పాడు కు చెందిన లావణ్య కుటుంబానికి 10000, శాశ్వతంగా దూరమైన గుడెప్పాడుకు చెందిన బలబద్ర రాకేష్ వారి అమ్మకి 5000 రూపాయలు, పసరుగొండకు చెందిన కోరే శ్రీశైలం వారి అమ్మకి 5000 రూపాయలు ఆర్థిక సాయం, ఆత్మకూరు కి చెందిన చిమ్మని స్వాతి వారి కుటుంబానికి 5000 రూపాయలు, ఆత్మకూరు కి చెందిన ఆరోగ్యం బాగాలేనీ ఆర్ సురేష్ కి 5000 రూపాయలు ఆరోగ్య ఖర్చులకి గాను ఆర్థిక సహాయం అందించారు. భవిషత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టెందుకు ముందుకు వస్తామన్నారు. తమతో చదువుకున్న వారే కాకుండా సమాజంలో ఇబ్బందుల్లో ఉన్న ఎవ్వరినైనా ఆదుకుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వరుణ్ గౌడ్, దేవేందర్, వినయ్ కుమార్, జ్ఞానేశ్వర్, రామరాజు, నత్తి అనిత, లావణ్య, రమేష్ సురేష్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లలో ఇరుక్కున్న విద్యుత్ తీగలు - ప్రమాదంలో ప్రజల ప్రాణాలు






**గ్రామస్థుల ఆందోళన,విద్యుత్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 5 :** రేగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ తీగలు చెట్ల మధ్య ఇరుక్కుపోయి ప్రమాద పరిస్థితులు నెలకొన్నాయి.రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి గ్రామంలో గ్రామ రహదారుల పక్కన పెరిగిన చెట్లు తీగలను తాకి ఉండటంతో వర్షాకాలం రాగానే ప్రజల భద్రత ప్రశ్నార్థకమవుతోంది.వెలుగును ఇచ్చే విద్యుత్, జాగ్రత్తలేని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారవచ్చని ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు చూపిస్తున్నాయి.కానీ గ్రామాల్లో పాత తీగలు చెట్ల మధ్యగా సాగిపోతున్నా, సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. తాజాగా తీసిన చిత్రాల్లో స్పష్టంగా కనిపించినట్లుగా, కొన్నిచోట్ల విద్యుత్ తీగలు చెట్ల కొమ్మల మధ్యగా పయనిస్తున్నాయి. గాలివానలు, వర్షాలు లేదా చెట్లు తడిసిన సందర్భాల్లో తీగలు షార్ట్ సర్క్యూట్ అయి స్పార్కులు పడి,చెట్లకు తగిలినవారికి ప్రమాదం సంభవించే అవకాశముంది.రోజూ ఈ రహదారుల మీదుగా పిల్లలు, వృద్ధులు, రైతులు వెళ్తుంటారు. చెట్లకు తగిలిన తీగలు చాలా ప్రమాదకరం.మేము ఇప్పటికే విద్యుత్ శాఖకు పలు సార్లు సమాచారం ఇచ్చాం కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అధికారులు వెంటనే వచ్చి చెట్ల కొమ్మలను కత్తిరించి లైన్లను సురక్షితంగా మార్చాలి” అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, చెట్లకు తగిలిన తీగలను గుర్తించి కత్తిరించాలి.ముఖ్యంగా వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం అత్యవసరం అని వారు పేర్కొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని గ్రామ పెద్దలు కోరుతున్నారు.“ప్రమాదం జరిగి ప్రాణాలు పోయాక కదిలే విధానం కాకుండా,ముందుగానే చర్యలు తీసుకుంటే ప్రజల ప్రాణాలు రక్షించవచ్చు” అని వారు హెచ్చరించారు.గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేస్తూ,విద్యుత్6 శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని చెట్లలో ఇరుక్కున్న తీగలను తొలగించి, భద్రతా ప్రమాణాలను పాటిస్తే ప్రజల ప్రాణాలు, ఆస్తులు సురక్షితంగా ఉంటాయని తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ మంత్రం ‘కాంగ్రెస్ బాకీ కార్డు’..!!




**ప్రభుత్వం నెరవేర్చని హామీలే అస్త్రం**

**వరంగల్, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డునే మంత్రంగా వాడుకొని ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఈ మేరకు ప్రతి గ్రామంలో బూతుల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలు అస్త్రంగా వాడుకొని ప్రజలకు చేరువ అయ్యేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ప్రతి గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి రిజర్వేషన్ లను వివరిస్తూ.. పోటీలో ఉండదల్చుకున్న అభ్యర్థుల యొక్క పేర్లు నమోదు చేసుకుంటూ.. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల సమక్షంలో గ్రామాల్లో సమావేశాలు జరుగుతున్నాయి. బోగస్ మాటలతో ఏర్పడిన ప్రభుత్వ పని తీరు ప్రజలకు అర్థం అయ్యిందని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సత్తా చాటెందుకు సిద్ధంగా ఉన్నారని నాయకులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. బోగస్ 420 హామీలు ఇచ్చి రైతులను, నిరుద్యోగులను ప్రజలను ఆగం చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అంటూ రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి అని ప్రజలు కంకణం కట్టుకున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం పక్కా అని ఆశభావం నాయకుల్లో వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం, చేతల ప్రభుత్వం కాదు అని బిఆర్ఎస్ నాయకులు బాకీ కార్డుల ద్వారా ప్రజలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేసి ఓట్లుకు సిద్ధం అవుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం





**రాయపర్తి, అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోనీ తిరుమలయా పెల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాజీ ఎంపీపీ అనిమరెడ్డి మాట్లాడుతూమాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్ననాయకత్వంలో తిర్మలయపల్లి లో గులాబీ జెండా ఎగరవేయడము ఖాయం అన్నారు.రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థలను గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణహించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి ఈ హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, గ్రామ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి చిలువేరు సాయి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్, మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ గుడి యుగేందర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దామెర ‘రెడ్డి సంక్షేమ సంఘం’ అడహాక్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**దామెర, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** దామెర గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అడహాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. దామెర మండల కేంద్రంలోని చందుపట్ల, కోట కన్వెన్షన్ హాల్లో దామెర రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆడ్ హక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుని, పలు తీర్మాణాలను చేశారు. అదే విధంగా అడ్ హక్ కమిటీ సభ్యులు పోలసాని ఇంద్రారెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, గంగిడి రవీందర్ రెడ్డి, గంగిడి రాజేందర్ రెడ్డి, పోలసాని రాంరెడ్డి తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పోలసాని ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గంలోని ప్రతీ ఒక్కరూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధితో పాటు రెడ్డి సంక్షేమం కోసం తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పోలసాని ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘంలోని సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాద్ది ఉత్సవాలు




**హసన్‌పర్తి, అక్టోబర్–05(ప్రజాజ్యోతి):** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్దివత్సర ఉత్సవాల సందర్భంగా హసన్‌పర్తి నగరంలో ఆదివారం స్వయంసేవకులు అంగరంగ వైభవంగా పథసంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మహానగర సంపర్క ప్రముఖ్ డాక్టర్ మంద శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. 1925 సంవత్సరంలో విజయదశమి రోజున డాక్టర్ కేశవరావు బలిరామ్ పంత్ హెడ్గేవారు కేవలం ఐదుగురు స్వయంసేవకులతో శాఖను ప్రారంభించారని ఆయన తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 70 వేల గ్రామాలకు సంఘ్ విస్తరించి, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు నిరంతర సేవలు అందిస్తోందని చెప్పారు. స్వయంసేవకుల వ్యక్తిత్వ వికాసంతో సమాజహితం, దేశహితం సాధించడమే సంఘ్ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానం సంపాదించిందని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో నగరంలోని స్వయంసేవకులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు పల్లి గ్రామంలో 9 అడుగుల కొండచిలువ కలకలం

అటవీ శాఖ అధికారుల అప్రమత్తత



**ఎల్కతుర్తి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గుంటూరు పల్లి గ్రామంలో ఊరంకి లక్ష్మి సన్నాఫ్ వీరయ్య ధన భయ్యా అరికట్ల కీర్తధనవేణి వీరి ఇంటి వద్ద గల గడ్డివాములో 9 అడుగుల కొండచిలువను గుంటూరు పల్లి గ్రామస్తులు చూసి ఎల్కతుర్తి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు పాములు పట్టి శ్రీధర్ అనే యువకుడ్ని పిలిపించి కొండశిలువను పట్టుకోవడం జరిగింది. వర్షాకాలంలో పాముల సంచారం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వ్యవసాయ బావుల వద్ద కు వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ రాజు, గణేష్, తెలియజేశారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా గ్రామంలో ఎగర వేయాలి

– బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఇంచార్జ్ సాయి గౌడ్



**రాయపర్తి అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిఆర్ఎస్ శ్రేణులు సమన్వయంతో పనిచేసి గ్రామంలో గులాబీ జెండా ఎగరవేయాలని బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ పార్టీ ఇంచార్జ్ సాయి గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలో బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి రాబోయే ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థ ల ఎన్నికలలో బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని నిర్ణహించారు. ఈ సమావేశం అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటి ఇంటికి తిరుగుతూ కార్డులను పంచి ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఈ కాంగ్రెస్ బాకీ కార్డు లను చూపించి హామీలు ఏమైయ్యాయి అని నిలదీయండి అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి చిలువేరు సాయి గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి



**రాయపర్తి అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** మండలంలోని జగన్నాథపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతుల కృష్ణారెడ్డి కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని ఆశీర్వదించిన అనిమిరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంరాయపర్తి మండలం జగన్నథపల్లి బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనంతుల కృష్ణ రెడ్డి కూతురు ఎంగేజ్మెంట్ జరిగింద ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించినరాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, డికొండ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి ఆర్థిక చేయూత

**మఠంపల్లి, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**
మఠంపల్లి వివి హైస్కూల్ లో 30 సంవత్సరాల క్రితం చదువుకున్న పదవ తరగతి స్నేహితుడు అక్కెనపల్లి నర్సింహ చారి అనారోగ్యానికి గురైనందున వారి స్నేహితుడు మఠంపల్లి గ్రామం కవి గాయకుడు స్పందన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు కర్ల శ్రీనివాస్ 5000 ఆర్థిక చేయూత అందించారు.వారి నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్తితి తెలుసుకుని కొంతమేరకు ఆదుకోవాలని సంకల్పంతో ఈ సహాయం చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. హుజూర్ నగర్ వారి నివాసం లో కలిసినట్లు తెలిపారు.నర్సింహ చారి తండ్రి కీర్తిశేషులు అక్కినేపల్లి బ్రహ్మాచారి మఠంపల్లి గ్రామం విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ గా సేవలు అందించారని కాబట్టి స్నేహితులు బంధువులు గ్రామస్తులు నర్సింహ చారి కి ఆర్థిక చేయూత అందించి ఆరోగ్యం బాగాయేలా ఆదుకోవాలని శ్రీనివాస్ కోరారు.



# బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా సుక్క శ్రీకాంత్

**వలిగొండ, అక్టోబర్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
వలిగొండ మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుక్క శ్రీకాంత్ ను ఆదివారం రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల లింగస్వామి అందజేశారు. ఈ సందర్భంగా సుక్క శ్రీకాంత్ మాట్లాడుతూ.. బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో రెండవసారి మండల అధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా నాయకులకు, మండల నాయకులకు, కార్యకర్తలకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# వాడపల్లి సంగమంలో దామోదర్ రెడ్డి అస్థికలు నిమజ్జనం

**తుంగతుర్తి, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**
మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను వాడపల్లిలోని కృష్ణ, తుంగభద్ర, మూసి సంగమం నదిలో కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదివారం నిమజ్జనం చేశారు. వాడపల్లిలో మొదట రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పాటు కుటుంబ సభ్యులు అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో





దామోదర్ రెడ్డి సోదరులు గోపాల్ రెడ్డి , క్రిష్ణా రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్ , మేనల్లుడు జెన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి , పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, అర్చకులు శ్రీరామ కవచం నాగయ్య శాస్త్రీ, కాశీ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పదిలో వీడి.. ముప్పై ఏడు ఏళ్ల తరువాత కలసి..

**ఆత్మకూర్ ఎం, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**
ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 1987%–%88 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం పిఎస్ గార్డెన్‌లో విశేషంగా



సమ్మేళనం నిర్వహించారు. పదిలో వీడి ముప్పై ఏడు ఏళ్లకు మళ్లీ కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ నవ్వులు, ఆలింగనాలు, స్నేహపూర్వక సంభాషణలతో కార్యక్రమాన్ని ఆనందోత్సవంగా మార్చారు. "స్కూల్ బెంచ్‌లపై మొదలైన స్నేహం, ఈరోజు కూడా మన హృదయాల్లో జీవిస్తుంది" అని పలువురు భావోద్వేగంగా తెలిపారు. పాత మిత్రులను పలకరించుకుంటూ జీవిత ప్రయాణం ఎక్కడికి తీసుకెళ్లినా మనసులు ఒక్కటిగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఏనుగు కరుణాకర్ రెడ్డి,పారుపెల్లి బాలకృష్ణ,బొబ్బల ఇంద్రారెడ్డి,గుండెగాని అయిలయ్య గౌడ్, తుమ్మల సత్తిరెడ్డి,బుర్ర యాదగిరి గౌడ్,నాగం సత్తిరెడ్డి,బట్టు సుధాకర్, నోముల అనంతరెడ్డి, దిగోజు దయాకర్, నోముల నరసింహారెడ్డి, దంతూరి వెంకటేశం, బూరుగు జయమ్మ, తవిటి కుసుమకుమారి, విజయనిర్మల, వై %డ% ఎం అరుణ, నాగుల కొండల్ రావు, చిన్నం స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సమూహ ఫోటోలు దిగుతూ, "జ్ఞాపకాలతో నిండిన ఈ రోజు మళ్లీ బాల్యం గుర్తు చేసింది" అని పేర్కొన్నారు. స్నేహం ఎప్పటికీ చిరస్థాయి వరకు ఇలానే ఉండాలని పలువురు మిత్రులు మాట్లాడారు..

# కుమ్మరి సంఘం యూత్ జిల్లా కమిటీ ఎన్నిక

## జిల్లా అధ్యక్షుడిగా జీవిలికపల్లి వెంకట్ నియామకం
## జిల్లా ప్రధాన కార్యదర్శిగా జాగిల్లపురం మహేష్ ఎన్నిక

**భువనగిరి, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి



సంఘం యువజన విభాగం కమిటీని జిల్లా కేంద్రంలో ఎస్ఎల్ఎన్ఎస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఆలేరు నియోజకవర్గంలోని మోటకొండూరు గ్రామానికి చెందిన జీవిలిక పల్లి వెంకట్ ను, జిల్లా ప్రధాన



కార్యదర్శిగా తుర్కపల్లి మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన జాగిల్లపురం మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఓరుగంటి గోపాల్, దరిపెల్లి ప్రవీణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరి సంఘం యువజన విభాగం సభ్యులను ఒక్క తాటిపైకి తెచ్చి సంఘం సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని పార్టీలు యువతకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కుమ్మరులను బీసీ బీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. యువత అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎంపీటీసీ జెడ్పిటి, సిఎన్నికలలో అవకాశమున్నచోట యువత పోటీలోకి దిగాలని సూచించారు.

# నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు కాకా

## – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):**
నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడు మాజీ నిరుపేద కార్మికుల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన నాయకుడు మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకట స్వామి (కాకా) అని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్).
కాకా జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కార్మిక ఉ ద్యమాలలో ప్రత్యక్ష పోరాటం చేసిన వ్యక్తి కాకా అని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాకా అని అన్నారు. హైదరాబాదులోని ఎంతోమంది కార్మికులకు నిరుపేదలకు బస్తీలు కట్టించి వారి హృదయాల్లో దేవుడిగా



కొలువై ఉన్న వ్యక్తి కాకా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి కాక అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, కోడి రెక్క శౌరి తదితరులు పాల్గొన్నారు.


# దేవుళ్ల వేషధారణలతో దుర్గామాత శోభాయాత్ర నిర్వహించిన హనుమాన్ యూత్

**కోదాడ టౌన్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):**



కోదాడ పట్టణంలో ఉత్తమ్ పద్మావతి నగర్ లో ఉన్న హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రూపాలతో దేవుళ్ళ వేషధారణలతో శోభ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ అధ్యక్షులు ప్రముఖ బిల్డర్ కొండా రాంబాబు మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాల నుంచి, దుర్గామాత శరన్నవరాత్రులను నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఉత్తమ్ పద్మావతి నగర్ నుంచి రంగా థియేటర్ చౌరస్తా వరకు దుర్గామాత శోభాయాత్రను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో





నాగేశ్వరరావు, సీతారాములు, ప్రసన్నకుమార్, సతీష్, అంజి, వీరేందర్, గోవింధ్ తదితరులు కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# సీపీఎం అభ్యర్థులను గెలిపించండి

## సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస చారి పిలుపు

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):**
త్వరలో జరగబోయే స్థానిక సంస్థల




ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు జి శ్రీనివాసచారి ప్రజలను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ఈ ప్రాంతంలో సాగునీటి నీ అందించాలనే ఉద్దేశంతో రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని అనేక పోరాటాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రిబుల్ ఆర్ భూ బాధితుల కోసం ప్రజల తరఫున ఎన్నో ఉద్యమాలను నిర్వహిస్తున్నదన్నారు. ఇవే కాకుండా పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వంతో పోరాడుతున్నదన్నారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు గుర్తించి త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిపించాలని శ్రీనివాసచారి కోరారు. సీనియర్ నాయకుడు తుమ్మల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సీనియర్ నాయకుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు చింతకాయల నరసింహ, చాడా నరసింహ, శివశట్టి లాలయ్య, రాచకొండ కృష్ణ, కుక్కుడాల మంగమ్మ, బత్తుల వెంకటేశం ,కర్నాళ భిక్షం, దౌల జంగయ్య, శాఖ కార్యదర్శిలు పంకర్ల యాదయ్య, సుక్క స్వామి, సురవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై నిర్వహించే రాత పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి, సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి):**
భువనగిరి పట్టణంలోని స్థానిక జలీల్ పుర మస్జీద్ వద్ద మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర పై నిర్వహించే రాత పరీక్ష పోస్టర్ను మజీద్ కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి ఆవిష్కరించారు.



ఈసందర్భంగా నిర్వాహకుడు, కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి సుజావుద్దీన్ మాట్లాడుతూ.. యువత కు,మహమ్మద్ ప్రవక్త యొక్క జీవిత చరిత్ర పై అవగాహన కల్పించడం మరియు వారి సూత్రాలను యువతకు తెలియజేయ డానికి వ్రత పరీక్ష నిర్వహిస్తు న్నామని వారు ఈసందర్భంగా అన్నారు మొహమ్మద్ ప్రవక్త సందేశాన్ని ప్రతి యువత తెలుసుకొని వారు సూచించిన మార్గాలను ఎంచుకొని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని వారన్నారు.ఈ పరీక్షలో పదో తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ చదువుతున్న బాలురు బాలికలు,పాల్గొనవచ్చు అని ఆసక్తి గలవారు ఈనెల 10 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారన్నారు. ఈనెల,11 శనివారం రోజున ఉదయం,10 నుండి 11 గంటల వరకు స్థానిక ఖదీమ్ జామియా,ఇస్లామీయ అరబియా జలీల్ పురాలో రాత పరీక్ష ఉంటుందని వారు తెలియజేశారు,ఈ పరీక్షల్లో మొదటి బహుమతి 5 వేల రూపాయలు, రెండవ బహుమతి 3వేల రూ /మూడవ బహుమతి 2వేల రూపాయలు అందజేస్తామని వారు తెలియజేశారు. మరింత వివరాలకు 9390993166, 9515932347, 9640093174, 9515585446 ఈ నంబర్లపై సంప్రదిం చవచ్చని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు అబ్దుల్ మతిన్ కమిటీ సభ్యులు ఎండీ ముస్తఫా అబ్దుల్ ఖదీర్,నాసర్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి పవిత్ర సంగమ స్థలిలో దామోదర్ రెడ్డి అస్తికలు నిమజ్జనం

**మిర్యాలగూడ, అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):**
మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అస్థికలను ఆదివారం దామరచర్ల మండలంలోని వాడపల్లి వద్ద పవిత్ర కృష్ణ మూసీ నదుల సంగమ క్షేత్రంలో ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి, కుటుంబ సభ్యులు నిమజ్జనం చేశారు. ఇటీవల దామోదర్ రెడ్డి





వారి కుటుంబ సభ్యులు ఆదివారం వాడపల్లి సంగమ క్షేత్రం చేరుకొని శాస్త్రోక్తంగా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం మర బోటులో కృష్ణ మూసీ నదుల సంగమం వద్ద దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి నిమజ్జనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి నాలుగు దశాబ్దాల పాటు ఎంతో సేవ చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి కృషిచేసిన దామోదర్ రెడ్డి లేడన్న నిజాన్ని నమ్మలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి సోదరులు గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సూర్యాపేట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పోతు భాస్కర్, దామోదర్ రెడ్డి మేనల్లుడు జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, కోతి గోపాల్ రెడ్డి, ఎండి అంజాద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, అర్చకులు శ్రీరామ కవచం నాగయ్య శాస్త్రి, కాశీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బస్టాండ్ లో భారీగా ప్రయాణికుల రద్దీ

**కోదాడ టౌన్, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):**
దసరా పండుగ సందర్భంగా కోదాడ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులతో





కిక్కిరిసింది. ఉదయం నుంచి ప్రయాణికుల తాకిడి పెరగడంతో సరిపోను బస్సులు అందక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. దసరా పండుగ ముగియడంతో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు తిరుగు ముఖం పట్టడంతో ప్రయాణికులు గంటలు తరబడి బస్సుల కోసం చంటి పిల్లలతో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ముఖ్యంగా ఖమ్మం, మిర్యాలగూడ రూట్లలో వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## రైతు ఏడ్చిన రాష్ట్రం బాగుపడదు: మాజీ ఎమ్మెల్యే

- రైతుల ఉసురుతో ప్రభుత్వం కొట్టుకుపోతుంది






**ఆర్మూర్, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ ,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శల గుప్పిచ్చారు,పంటకు గిట్టుబాటు ధర పెంచుడు కాకుండా ఉన్న ధర ఇవ్వని ఏకైక ప్రబుత్వంఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిజామాబాద్ లో మొక్క జొన్న కొనుగోలు చేయక రోడ్ల వెంబడి చూస్తే రైతుల బాధ వర్ణానితం అని వర్షాలకు దెబ్బతిన్న పంటకు ఇప్పటికీ నష్టపరిహారం ఇవ్వని రైతు వ్యతిరేక ప్రభుత్వం పై రైతులకు గిట్టు బాట ధర పంట కొనుగోలు చేయని పక్షంలో ఆర్మూర్ గడ్డ నుండి తిరుగుబాటు ప్రారంభం అవుతుంది అని ఎర్రజొన్నల తరహా ఉద్యమం చేయడం ఖాయం అని రైతుల తో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి ఇస్తాం అని రైతుల తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా నిలువలేదు అని ఆర్మూర్ అడ్డా రైతులకు పోరాట గడ్డ అని ఇక మీదట కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కనబడిన గోరవ్ చేస్తాం అని ఆరు గ్యారంటీలు అని చెప్పి ఒక్క గ్యారంటీ కూడా సక్రమంగా అమలు చేయని రేవంత్ సర్కార్ కు గుణపాఠం చెప్పడానికి రోజులు దగ్గర్లో ఉన్నాయి అని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షుడు జీవన్ రెడ్డి అన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే ను పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి)** రూరల్ ఎమ్మెల్యేను పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి తల్లి లక్ష్మీ నర్సమ్మ ఇటీవల మరణించిన సంగతి తెలుసుకొన్న మాజీ మంత్రి ప్రస్తుత బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆయనను ఆదివారం పరామర్శించారు. తల్లి నర్సమ్మ మృతిపట్ల సానుభూతి తెలియజేస్తూ మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొదటగా నర్సమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఎన్డీసీసీ బ్యాంకు అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి, ఎ ఏం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశంతో ఐడీసీఎం ఎస్ వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి)** కలెక్టర్ ఆదేశంతో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో ఆదివారం ముషీర్ నగర్, తాళ్ల రామడుగు, కొండూరు గ్రామాలలో ఐడిసి ఎమ్మెస్ వద్ద కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని మేనేజర్ నాగేష్ తెలిపారు. సన్నం వడ్లకు 2369 మద్దతు ధర దొడ్డుబడ్లకు 2389 రూపాయలు ఇస్తున్నట్లు మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనీష్ సెంటర్ ఇన్చార్జి సంతోష్ నాయక్ కుందేళ్ళ శ్రీనివాస్ ప్రవీణ్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అలివేలు మంగ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం









**నిజామాబాదు రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7 వ బెటాలియన్ నందు, కమాండెంట్ దంపతులు భవాని సత్యనారాయణ ఆధ్వర్యంలో బెటాలియన్ ఆవరణయందు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి నిత్య హోమము, బలిహరణం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని కమాండెంట్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సిహెచ్ సాంబశివరావు, అసిస్టెంట్ కమాండెంట్స్ కె.పి శరత్ కుమార్, కె.వి సత్యనారాయణ, ఆర్ఐఎస్, సిబ్బంది, కుటుంబ సభ్యులు , లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందుకున్నారు.

## వెంకటస్వామి జయంతి ఉత్సవాలలో ఏనుగు





**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ రవీంద్రభారతిలో గడ్డం వెంకటస్వామి (కాకా) 96వ జయంతి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రులతో కలిసి ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మీసేవ సెంటర్'లో ఆగని అక్రమ వసూళ్ల దందా

- పట్టించుకోని అధికారులు



**కమ్మర్పల్లి అక్టోబర్ 5,ప్రజా జ్యోతి.** ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలు అవినీతి అక్రమాలకు వేదికగా మారాయి. ఈ కేంద్రాల్లో అవినీతి జరుగుతుందని తెలిసినా స్థానికంగా ఉండే రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. దీంతో మీ సేవ నిర్వాహకుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కమ్మర్ పల్లి మండలంలోని 10 మీ సేవా నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడుతున్న అధికారులు పట్టించుకోక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి, మీ సేవ నిర్వాహకులపై చర్యలు చేపడితే అధిక వసూళ్లకు పాల్పడరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇదంతా మామూలే**

మీసేవ కేంద్రాల అక్రమ వసూలు అధికారుల దృష్టిలో ఇదంతా మామూలేగా అన్నట్లు ఉంది. అందువల్లే అవినీతి జరుగుతున్న వారు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. మీసేవ కేంద్రాల నిర్వాహకులు వివిధ పనుల కోసం వచ్చే ప్రజల దగ్గర రశీదు మీద ఉన్న ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇతర వినియోగదారుల పనులను పక్కన పెట్టి దళారుల పనులను ముందుగా చేస్తున్నారు. అంతే కాకుండా రాష్ట్ర, కేంద్ర పథకాల్లోని ఆసరాగా తీసుకొని ప్రజల నుంచి డబ్బులు కాజేస్తున్నారు.

**మీసేవా కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువు**

మీసేవా కేంద్రాలపై అధికారుల తనిఖీలు చేయడం లేదు. తనిఖీలు చేసిన నామమాత్రపు తనిఖీ నిర్వహించి పై స్థాయి అధికారులకు నివేదిక పంపిస్తున్నారు. తద్వారా జిల్లా స్థాయి అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. సెప్టెంబర్ 16 మండల కేంద్రంలని 3 మీసేవ కేంద్రాలను తనిఖీలు నిర్వహించరు. మీసేవ కేంద్రాల అనుమతులు ఒకరి పేరు మీద ఉంటే నిర్వహించేది.

# ఎన్నికలు విప్లవ పార్టీలకు ఎత్తుగడ మాత్రమే

- ప్రజాసమస్యలే ఎజెండాగా ఎన్నికల్లో పాల్గొందాం - సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్

**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 5 (ప్రజా జ్యోతి)** ఎన్నికలు విప్లవ పార్టీలకు ఎత్తుగడ మాత్రమేప్రజాసమస్యలే ఎజెండాగా ఎన్నికల్లో పాల్గొందామనిసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి. ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లాకమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ వైఖరి అన్న అంశం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ వి. ప్రభాకర్ మాట్లాడుతూ.. భూర్జువ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజాసమస్యల ఎత్తిపాడుతూ ఎన్నికలు ఒక ఎత్తుగడ ఉపయోగించుకోవాలి అని ఆయన అన్నారు. ఎన్నికల్లో సీపీఐ, సిపిఎం పార్టీలు ఎన్నికల్లో భూర్జువ పార్టీలతో ఎన్నికల పొత్తులను పెట్టుకొని ఎన్నికల దిగజారుడు రాజకీయాలను అవలంబించారని అన్నారు. వారిని రివిజనిజం పార్టీలుగా ప్రకటించి, వారిని కాదని ఎం. ఎల్ పార్టీగా వేరుగా ఏర్పడ్డం అన్నారు. సీట్లు,ఓట్లు గీటురాయిగా రివిజనిస్టు పనిచేస్తారు అని అన్నారు. విప్లవ పార్టీలుగా మనం భూర్జువ పార్టీలను తిరస్కరించాలి అన్నారు. విప్లవ పార్టీలు పోటీలో ఉన్నచోట్ల ఐక్యంగా అవగాహనతో ఎన్నికల్లో పాల్గొనాలి అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు డబ్బు సంచులు, మద్యం తో ఎన్నికల్లో మరోసారి తలపడుతున్నాయి. ప్రజలు ఈ భూర్జువ పార్టీలను చిత్తుచేసి ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం.ఎల్.)మాస్ లైన్ (ప్రజాపంథా)నే గెలిపించి నీతి, నిజాయితీ నిలబెట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్.)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి. రామకృష్ణ, జిల్లా నాయకులుబి. దేవరాం, ఎం. ముత్తెన్న, ఆర్. రమేష్, ఎస్. సురేష్, వి. సత్తెవ్వ, కె. రాజేశ్వర్, జి. కిషన్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, బి.కిషన్, బి.కిషోర్, ఎం. నారాగౌడ్, ఇ. రమేష్, ఏ.సాయన్న, ఎస్. కిశోర్, ఎం అనిస్, బి. సర్పంచ్, పివైఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎం. నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. అనిల్ కుమార్, ఎస్.దుర్గప్రసాద్ పి ఓ డబ్ల్యు నాయకులు జి.పద్మ, జి.లక్ష్మి, ఎం. సునీత, జి.బాల్ రెడ్డి, వి. భూమాగౌడ్, జి ఎర్రన్న, బి. సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటించి నెలరోజులైనా జిల్లాకు నయాపైసా రాలే..

- భారీ వరదలతో జిల్లాకు 344 కోట్ల నష్టం అంచనా..రూ.34 ఇవ్వలే - జిల్లాను పట్టించుకోని సీఎం, మంత్రులు
- వరదతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి - మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్







**నాగిరెడ్డిపేట్,అక్టోబర్05(ప్రజాజ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కామారెడ్డి జిల్లాలో నష్టం జరిగిన ప్రాంతాల్లో సీఎం పర్యటించి నెలరోజులైనా రైతులకు నయాపైసా కూడా నష్ట పరిహారం అందించలేదని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు.ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలో భారీ వర్షాలతో మంజీరా నది పరివాహక ప్రాంతంలో నీట మునిగిన పంట పొలాలను సందర్శించి పరిశీలించారు. అంతకు ముందు జిల్లా సరిహద్దులో పోచారం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సురేందర్, నాయకులు హరీష్ రావుకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో దాదాపు 40 వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలో సుమారు 5వేల ఎకరాల పంట నష్ట వాటిల్లిన ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదని,అలాగే వందలాది ఇండ్లు కూలిపోయాయి, ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరిగిందన్నారు. జిల్లాకు ముఖ్యమంత్రి సెప్టెంబర్ 04న పర్యటించి, అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి తక్షణమే ఆదుకుంటామని హామీ ఇచ్చి,నెల రోజులు గడిచిన ఇప్పటివరకు జిల్లాకు నయా పైసా కూడా అందలేదని ఎద్దేవా చేశారు.వరద బాధితులను ఆదుకుంటాని నువ్వేం ముఖ్యమంత్రివి అని,జిల్లాకు మంత్రి పదవి ఇవ్వకపోవడంతో,పెట్టిన ఇంచార్జి మంత్రి సీతక్క ఇటు దిక్కు చూడకపోయేసరికి ప్రజలను పట్టించుకునేది ఎవరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భారీ వరదలతో జిల్లాకు 344 కోట్ల నష్టం జరిగిందని అధికారులు అంచనా వేసినా ఇప్పటికీ 34 రూపాయలు కూడా విడుదల చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు.

**జిల్లా కేంద్రంకు స్తంభించిన రవాణా వ్యవస్థ**

నియోజకవర్గంలోని లింగంపేట మండలంలో లింగంపల్లి బ్రిడ్జి పూర్తిగా ధ్వంసం అవ్వడంతో ఎల్లారెడ్డి నియోజకవర్గ నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి రవాణా స్తంభించిందని,ముఖ్యమంత్రి పర్యటించి యుద్ధ ప్రాతిపదికన 15 రోజుల్లో పనులు పూర్తిచేస్తామని చెప్పిన నెల రోజులు గడుస్తున్న ఇంకా పునరుద్ధరణ జరగలేదని,దింతో రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఆర్టీసీ బస్సులు నడవక గ్రామీణ ప్రాంతాల నుండి రవాణా లేక విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేని పరిస్థితి అని అన్నారు.

**గండ్లు పడ్డ చెరువులు, కాలువలను తక్షణమే పునరుద్ధరించాలి**

జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు,చెరువులు,కాలువలు గండ్లు పడ్డాయని,ఇప్పటివరకు ఏ ఒక్కచోట కూడా వాటి పునరుద్ధరణలు చేపట్టలేదని,ప్రధానంగా నాగిరెడ్డిపేట్ మండలంలో పోచారం ప్రధాన కాలువకు అనేక చోట్ల కోతకు గురయ్యాయని,వాటి కి మరమ్మత్తులు చేపట్టలేదని ప్రధాన కాలువపై ఆధార పడ్డ పంటలు ఎండిపోతున్నాయని తక్షణమే పోచారం కాలువకు మరమ్మత్తులు చేపట్టి,గండ్ల పడ్డ చెరువులను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25 వేల రూపాయల ఆర్థిక సహాయం,ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలకు 1 లక్ష 10వేల రూపాయలు నష్ట పరిహారం అందించి,నూతన ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రైతులకు యూరియా ఇవ్వలేక రెండు పంటలకు రైతుబంధు సాయం చేయక రైతుల ఉసురు పోసుకుంటున్నాడన్నారు. అనంతరం రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు సురేందర్,గంప గోవర్ధన్,జనార్దన్ గౌడ్,కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ముజీబోద్దీన్,సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి,నాగిరెడ్డిపేట్ మాజీ జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్ధయ్య, నాయకులు దుర్గారెడ్డి,కాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,బిట్ల మురళి, వంశీ గౌడ్,మోతె శ్రీనివాస్, నరేష్, కృష్ణ, నాగేశ్వర్ రెడ్డి, వడ్ల గోపాల్, అంజయ్య, శ్రీనివాస్ గౌడ్ ,కాంతం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 05. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలో ఉదయం నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలో గతంలో ముంపునకు గురైన జి ఆర్ కాలనీలో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేంద్రరెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి పర్యటించి ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం వలన జి ఆర్ కాలనీ బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న నీటి ఉధృతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గతంలో భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను, నష్టాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు అప్రమత్తంగా ఉండి కాలనీవాసులను అప్రమత్తం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులను అనుగుణంగా తక్షణ చర్యలను చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించినారు. జి ఆర్ కాలనీతో పాటు కామారెడ్డి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నింటిలో అధికారులు పర్యవేక్షిస్తూ అధిక వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎండల



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** నసురుల్లాబాద్ మండల కేంద్రంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా ఖరారు అయిన నేపథ్యంలో నసురుల్లాబాద్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు చందూరి హన్మాండ్లు అధ్యర్యంలో నసురుల్లాబాద్ మండల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో.. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేద ప్రజల కనీస అవసరాలు, ఉచిత సిలిండర్లు,జనధన్ ఖాతాలు, ఉచిత బియ్యం, గ్రామ పంచాయతీ లో జరిగే అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే పనులు జరుగుతున్నాయని వచ్చే అక్టోబర్ లో ఎంపీటీసీ %%జెడ్పిటిసి%%సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీపార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని కచ్చితంగా రాబోయే రోజుల్లో నసురుల్లాబాద్ మండల అన్ని స్థానాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు చందూరి హన్మాండ్లు, మండల ఇన్చార్జ్ మోహన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సున్నం సాయిలు, వడ్ల సతీష్ మండల ప్రధాన కార్యదర్శి లు లక్ష్మణ్, శేఖర్ మండలం నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారంలో ఘనంగా ఆర్ఎస్ఎస్ పదసంచాలన్

– ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలు – ఉత్సాహంగా పాల్గొన్న సంఘ సభ్యులు





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన జిన్నారంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు 100 సంవత్సరాల జయంతి వేడుకల్లో భాగంగా భారీ పద సంచాల న్ (ర్యాలీ) ని నిర్వహించారు. మండల హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలలో భాగంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కేంద్రంలో నీ పుర వీధుల గుండా ఘోష్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వీధుల గుండా స్థానికులు పూలు చల్లి స్వాగతం పలికారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ముఖ్య అతిథిలు రవి కుమార్ మాట్లాడుతూ హిందూ సమాజాన్ని ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యక్రమంలో హిందూ జాగరణ సమితి అధ్యక్షుడు ఆనంద్ చారి, ప్రత్యేక ఆహ్వానితులు కరుణాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టెంట్ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు బ్రహ్మేందర్, సంగ్ ప్రముకులు గంగు భాస్కర్,గంగు రమేష్,ప్రతాప్ రెడ్డి, మహేష్ గౌడ్,మంగలి రమేష్,శ్రీధర్, వినోద్ రెడ్డి,మధు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారి చీరను దక్కించుకున్న వంశీ



**కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 05 :** పదకొండు రోజుల పాటు పూజలందుకున్న అమ్మ వారి పట్టుచీరను యాక్షన్ లో పాట పాడి వంశీ దక్కించుకున్నాడు. మండలం పోతాంశెట్టిపల్లి గ్రామంలో పోచమ్మ గుడి దగ్గర దుర్గామాత మండపం వద్ద దేవి శరనవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.కాగా శనివారం అమ్మవారి చీరల వేలం పాట నిర్వహించగా అమ్మవారి పట్టు చీర 8100 రూపాయలకు పుల్లబోయిన వంశీ ముదిరాజ్ దక్కించుకున్నారు. తనకు యాక్షన్ లో రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, దుర్గామాత కమిటీ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి ఆర్యవైశ్య మహాసభ చేయూత



**సిద్దిపేట, అక్టోబర్ 4, (ప్రజాజ్యోతి) :** నిరుపేద విద్యార్థినికి ఉన్నత విద్య కొనసాగించేందుకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ముందుకు వచ్చింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పార్వతి చైతన్య అనే విద్యార్థినికి రూ.27,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయిత రత్నాకర్ తమ నివాసంలో జిల్లా నాయకుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్ మాట్లాడుతూ.. జిల్లా ఆర్యవైశ్య మహాసభ పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహకారం అందించడమే కాకుండా, ఉపాధి కోసం ఇప్పటికే ఆరు కుట్టుమిషన్లు, వైద్య చికిత్సల కోసం అనేక మందికి సహాయం అందించిందని తెలిపారు. సమాజ సేవలో మహాసభ ముందుండడం పట్ల కార్యవర్గ సభ్యులను అభినందించారు. చేయి చేయి కలిస్తేనే చేయూత అవుతుందని పేర్కొన్న గంప శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో తనతోపాటు ఆర్థిక సహాయం అందించిన అయిత రత్నాకర్, తనుకు ఆంజనేయులు, సముద్రాల హరినాథ్, మాంకాల నవీన్ కుమార్, పబ్బ మాధవి, అశోక్, మాంకాల నాగేష్, రావికంటి చంద్రశేఖర్, %బీజ% రాజమౌళి, యాసాల వెంకటలింగం, మాంకాల శ్రీనివాస్, మాంచాల చిరంజీవులు, జగన్నాథం, మల్యాల రవీందర్, వాసవి శ్రీనివాస, కాసనగొట్టు సంతోష్, ఉప్పల కృష్ణమూర్తి, ఉప్పల శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి వెంకటయ్య తదితరులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి మాంకాల నవీన్ కుమార్, అదనపు కార్యదర్శి గంప కృష్ణమూర్తి, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అర్వపల్లి హరికిరణ్, అయిత కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతకు ప్రతీకగా 'అలయ్ బలయ్



ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** జాతి, మతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలనే సందేశమే అలయ్ బలయ్ ఉత్సవం అని ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రజలను మతం, కులం పేరుతో విడదీసే కుట్రలు దేశంలో జరుగుతున్నాయని, అలాంటి ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని అన్నారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అలయ్ బలయ్ వంటి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలయ్ బలయ్ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గత 20 ఏళ్లుగా దసరా మర్నాడు హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో బీబీ పాటిల్ సంగారెడ్డి జిల్లాలో ఈ వేడుకను నిర్వహించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మన భారతీయ సంస్కృతి ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, రాష్ట్ర నాయకులు దేశ్‌పాండే, ఇతర బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ జెడ్పీటీసీల జంపింగ్ జోరుగా ప్రచారం

- జడ్పిటిసి అభ్యర్థులకు టిక్కెట్ కష్టాలు
- పార్టీ ఒకటే బరిలో ఇద్దరు
- ఎంపిటిసి పదవికి మొగ్గు చూపని అభ్యర్థులు
- సొంత పార్టీలో టికెట్ దక్కుతుందో లేదో అనే అనుమానాలు
- పార్టీ కోసం కష్టపడ్డ వారికి టికెట్ దక్కుతుందా లేదా?



**కొండాపూర్ ప్రజాజ్యోతి** కొండాపూర్ జెడ్పిటిసిల జంపింగ్ జోరుగా ప్రచారం రోజు రోజుకు కరిగిపోతుంది పార్టీ కోసం కష్టపడ్డ వారికి, సీనియర్ నేతలకు ఇవ్వవలసి ఉంటుంది కానీ పార్టీలో ఎంత సీనియర్ అయినా కూడా ఎన్నికల్లో గెలవడానికి డబ్బులు ఖర్చు చేయడం అవసరం ఉంటుంది. జడ్పిటిసి ఎస్సి రిజర్వేషన్ రావడంతో బడా లీడర్లు డబ్బులు ఉన్నాయో లేవో గెలుస్తాడో గెలవడో అనే కోణంలో ఆలోచిస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పార్టీలో టికెట్ ఇవ్వకుంటే పక్క పార్టీలోకి వెళ్లడానికి సిద్ధమవుతున్న జడ్పిటిసి అభ్యర్థులు. నామినేషన్ కు మరో రెండు రోజులు ఉన్న నేటికి జెడ్పిటిసి అభ్యర్థిని బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి పార్టీలు అభ్యర్థులను అధికారికంగా ఖరారు చేయకపోవడంతో పార్టీలు మారే అవకాశం ఉందని స్పష్టంగా ప్రజలకు అర్థమవుతుంది.

**ఎంపిటిసి పదవికి మొగ్గు చూపని అభ్యర్థులు**

గత ఐదు సంవత్సరాలు క్రితం సర్పంచ్ ఎన్నికల తర్వాత ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించారు దీనితో గ్రామాలలో సర్పంచ్ కాకపోతే ఎంపీటీసీ పదవి పొందొచ్చు అనే ఉద్దేశంతో ఒక్కో గ్రామం నుంచి ముగ్గురు నుండి నలుగురు పోటీపడేవారు. ఇప్పుడు మాత్రం ఎంపిటిసి పదవికి పోటీ చేయడానికి అన్ని పార్టీల అభ్యర్థులు వెనకంజ వేస్తున్నారు.



**అందరి లక్ష్యం సర్పంచ్ పదవి పైనే**

మండలంలోని కొన్ని గ్రామాలలో ఒకే రిజర్వేషన్లు సర్పంచ్ ఎంపీటీసీ రావడంతో వచ్చిన గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ సర్పంచ్ పదవిని టార్గెట్ చేసి సిద్ధంగా ఉన్నారు. ఎంపీటీసీ పదవికి పోటీ మండల రాజకీయ నేతలు గ్రామ స్థాయి నేతలను అడిగిన ఎంపిటిసి అభ్యర్థి పేర్లు ఇవ్వడానికి వినకంగా వేస్తున్నారు. జడ్పిటిసి అభ్యర్థి పార్టీ మారుతారో లేదా స్వంత పార్టీలో పోటీ చేస్తారో చూడాల్సి ఉన్న పరిస్థితి.

# కొండాపూర్‌లో జోరుగా బెల్ట్ షాపులు

- గాంధీ జయంతి రోజు విచ్చలవిడిగా చెలరేగిన మద్యం
- ఐదు సంవత్సరాల నుండి ఎక్సైజ్ అధికారుల మౌనం
- పల్లెలో ఏరులై పారుతున్న మద్యం - నిర్లక్ష్యంగా ఉన్న ఎక్సైజ్ అధికారులు
- వైన్స్ యజమానులతో ఎక్సైజ్ అధికారులు కుమ్మక్కయ్యారా?
- పంచాయతీ కార్యదర్శుల అండదండలతోనే బెల్ట్ షాపులు నడుస్తున్నాయా?
- ఎన్నికల వేళ నడిపిస్తున్న బెల్ట్ షాప్ లపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి
- లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామంటున్న గ్రామస్తులు



**కొండాపూర్ ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం మద్యంపై బెల్ట్ షాపులు గంజాయి డ్రగ్స్ వంటి వాడకాలపై ఉక్కు పాదం మోపుతుంటే మరోవైపు ఎక్సైజ్ అధికారులు మాత్రం కొండాపూర్ మండలంలో ఏ ఒక్క గ్రామాన్ని తనిఖీ చేయకుండా ఐదు సంవత్సరాలు యధావిధిగా బెల్ట్ షాపులు నడిపించారు ఎన్నికల సమయం వచ్చిన కూడా కొండాపూర్ వైన్స్ ముందు నుండి ఆటోలలో టాక్సీలలో గ్రామాలలోకి మద్యం సరఫరా జోరుగా కొనసాగుతుంది. కొండాపూర్ మండలం లో గల 24 గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపులు నడుపుతున్నారు. కొండాపూర్ మండలంపల్లెలో ఎన్నికల వేళలో ఏరులై పారుతున్న మద్యం. ఐదు సంవత్సరాలలో ఒక్క బెల్ట్ షాపుపై కొరడా చూపని ఎక్సైజ్ అధికారులు. ఎందుకు ఎక్సైజ్ అధికారులను నిర్లక్ష్యం? కొండాపూర్ మండలానికి ఎక్సైజ్ అధికారులు ఉన్నారా లేరా? గ్రామాల్లో ఎన్ని బెల్ట్ షాపులు ఉన్నాయో ప్రతి పంచాయతీ కార్యదర్శి ఉంటుంది. ఎన్నికల సందడి మొదలైన బెల్ట్ షాప్ నిర్వాహకులకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా ఉన్న ఎక్సైజ్ అధికారులతో పాటు పోలీస్ పంచాయతీ అధికారులు. ఎన్నికల వేళలో బెల్ట్ షాపులు నడపడం ఎంతవరకు సమంజనం. కొండాపూర్ బెల్ట్ షాప్ లపై నిర్లక్ష్యం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులపై జిల్లాస్థాయి అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు ఉన్న విషయం పంచాయతీ కార్యదర్శులకు తెలిసిందే తెలిసిన కూడా ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు తెలియని పరిస్థితి అని ప్రజా జ్యోతి పత్రికకు సమాచారం ఇచ్చారు. కావున ఇకనైనా నిర్లక్ష్యం వీడి అధిక లాభానికి ఆశపడి బెల్ట్ షాపులకు సపోర్ట్ చేస్తూ ఎక్సైజ్ అధికారులను తమ ఆధీనంలో ఉంచుకొని వ్యాపారం కొనసాగిస్తున్న వైన్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో రామరాజ్యాలు రావాలి

- కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడీ పార్టీలుగా పేరొందాయి
- అలవికాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది
- బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకే మోడీ క్యాబినెట్‌లో 27మంది బీసి మంత్రులు
- బీసీ కమిషన్‌కు రాజ్యాంగ హెూదా కల్పించిన ఘనత నరేంద్ర మోడీది
- రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర క్యాబినెట్లో బీసీలకు అవకాశం ఇవ్వాలి
- స్థానిక ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు లేదు
- బీజేపీ ద్వారా మాత్రమే గ్రామాల అభివృద్ధి సాధ్యం
- జోగిపేట అలయ్ బలయ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు









**అందోలు, అక్టోబర్05, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్, బీఆర్ఎస్ దోపిడి పార్టీలుగా పేరొందాయని రాబోయే స్థానిక ఎన్నికల్లో రామరాజ్యాలు రావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. ఆదివారం అందోలులోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతథిగా హాజరై ప్రసంగించారు. పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలను దోచుకుందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని హామీలతో గద్దెనెక్కి దోచుకోవడానికి ప్రజలను మోసం చేస్తూ దోపిడీ పార్టీలుగా పేరొందాయని అన్నారు. ఎన్నికల్లో అబద్దపు హామీలను ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. దోచుకోవడానికే అధికారంలోకి రావాలన్నది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లక్ష్యమని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో అధర్మ ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలి. కోర్టు కేసుల పేరుతో స్థానిక ఎన్నికలు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తుందన్నారు. బిజెపి వెనకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో ఇవ్వడానికి కట్టుబడి ఉందన్నారు. బీసీల అభ్యున్నతి కోసమే మోడీ క్యాబినెట్లో 27 మంది బీసీమంత్రులు ఉన్నారని, రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారో రేవంత్ సర్కారు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగ హెూదా కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానిదని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో కేంద్ర ఫైనాన్స్ నిధులను దారి మళ్ళించడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం 12 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో రోడ్లు అస్తవ్యస్తంగా తయారైన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అవినీతి తప్ప రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఎరుగని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, భారతీయ జనతా పార్టీ ద్వారా మాత్రమే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలకు దసరా దీపావళి కానుకగా మోడీ అందించిన జిఎస్టి తగ్గింపుకు బదులుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపీటీ సీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో మెజార్టీ సీట్లను గెలుచుకొని దేశ ప్రధాని నరేంద్రమోడీకి గిఫ్ట్‌గా ఇస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు శమీ చెట్టు వద్ద పూజలు నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వట్టిపల్లి మండలం పోతుల బోగుడ గ్రామానికి చెందిన న్యాయవాది చంటి దేవిక ప్రభు తన అనుచరులతో బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి, మండల అధ్యక్షురాలు మహేష్కర్ పావని, జిల్లా నాయకులు సంగప్ప, రాధాకృష్ణ దేశ్ పాండే, ప్రభాకర్ గౌడ్, వెంకట నరసింహారెడ్డి, అనంతరావు కులకర్ణి, జోగినాథ్, జగదీశ్వర్, గోపాల్ రావు, గాజుల అనిల్, వెంకటేశం, శివశంకర్, ప్రభాత్, రాములు, భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 05, (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లాలో స్థానిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ నందు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎంపిటిసి, జెడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. జిల్లా ప్రజలు, పిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## సామాజిక న్యాయమే కాంగ్రెస్ లక్ష్యం

- 42 శాతం బీసీలకు ఇచ్చాం ఆడపడుచులకూ అధికారాలు
- విస్తృత చర్చల అనంతరం అధిష్టానానికి లక్ష్మారెడ్డి నివేదిక



**మహేశ్వరం, అక్టోబర్ 05,(ప్రజా జ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు అగ్రతాంబూలం పట్టామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం, కందుకూరు మండల జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక పేర్లు (3) టీపీసీసీకి అందజేశారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి తో కలిసి ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి జెడ్పీటీసీ అభ్యర్థుల పేర్లు, సామాజిక సమీకరణలను వివరించారు. విజయం తథ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, స్థానిక నాయకత్వం, సామాజిక సమీకరణలే తమ అభ్యర్థుల గెలుపునకు దోహదపడతాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. టీ.పీసీసీ ఆదేశాల మేరకు మహేశ్వరం, కందుకూరు మండల అభ్యర్థుల మూడు పేర్లను మంత్రి శ్రీధర్ బాబు కి జిల్లా నేతలతో కలిసి జాబితా సమర్పించామని కేఎల్ఆర్ తెలిపారు. కోర్టు తీర్పు ఎలా ఉన్నా ఎన్నికలకు ముందే సమయత్తం కావాలని పిలుపునిచ్చారు.

## సిటీ బస్సు ఛార్జీల పెంపు అన్యాయం

- ఒకేసారి రూ.10 పెంచడం దుర్మార్గం
- పేదల జేబులు గుల్ల చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- కెసిఆర్ పాలనలోనే పేదలకు సంక్షేమం
- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బీఆర్ఎస్ పోరాడుతుంది
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ జంట నగరాల్లో సిటీ బస్సు కనీస ఛార్జీని ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా రూ.10 పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ దుర్మార్గమైన నిర్ణయం పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్ర అని ఆయన విమర్శించారు. ప్రతి ప్రయాణికుడిపై నెలకు కనీసం రూ.500 అదనపు భారం మోపడం అన్యాయం అన్నారు. బడుగుజీవులు, దినసరి కూలీలు ఎలా బతకాలని ఆయన ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలు, టీ-24 టిక్కెట్ ఛార్జీలను పెంచింది చాలదన్నట్టు, ఇప్పుడు కనీస ఛార్జీపై కనికరం లేకుండా 50 శాతం ధరలను పెంచడం రేవంత్ రెడ్డి అసమర్థ, అప్రజాస్వామిక విధానాలకు నిదర్శనం అని రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న మోసపూరిత విధానాలపై బీఆర్ఎస్ పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. రానున్న ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## కాలనీని సందర్శించి మాస్క్ లైట్లను పెట్టించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి



**మహేశ్వరం, అక్టోబర్ 05,(ప్రజా జ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ విజన్ శేషాద్రి నగర్ కాలనీ పార్కు స్థలంలో కాలనీని సందర్శించి స్వయంగా విరాళంగా అందించిన మాస్క్ లైట్లను ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ఏర్పాటు చేయించారు. అనంతరం కాలనీ సభ్యులు వారు మాట్లాడి మిగిలిన రోడ్డు పనుల గురించి చర్చించారు. ఆ పనులు వేగంగా పూర్తి చేస్తామని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే, కాలనీలో జరుగుతున్న సామాజిక వ్యతిరేక కార్యకలాపాల గురించి, ఉదాహరణకు కాలనీ పార్క్ లాక్ కొల్లబడటం, స్టార్టర్ బాక్స్ నష్టం వంటి సంఘటనలను కాలనీవాసులు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది, ఈ సమస్యను తక్షణం పరిశీలిస్తారని ఈ రకమైన సంఘటనలను మానిటర్ చేయడానికి రోటేటింగ్ కెమెరా త్వరలో ఏర్పాటు చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి ఎండ ఎగరవేస్తాం

- వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడం ఖాయం
- తాండూరు మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జీ బాలేశ్వర్ గుప్తా



**తాండూరు అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి ఘనవిజయం అభ్యర్థులు ఘన విజయం సాధిస్తుందని బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జి, యాలాల మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని ఓ ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్థానిక సంస్థలు, ఎంపిటిసి జడ్పిటిసి ఎంపీపీ స్థానాలకు జరిగే ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు బరిలో ఉంటారని చెప్పారు. ఇప్పటికే జిల్లా పరిషత్ చైర్మన్ అభ్యర్థి బరిలో ముగ్గురుఅభ్యర్థులు పోటీలో ఉన్నారని ప్రకటించారు. జిల్లాలోని 20 మండలాలకు చెందిన జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులలో ఇప్పటికే 10 మండలాలకు సంబంధించిన అభ్యర్థుల పేర్లు ప్రస్తావనలో ఉన్నాయని చెప్పారు. వికారాబాద్ జిల్లా చైర్పర్సన్ స్థానాన్ని బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం కోసం తీవ్రంగానే కృషి చేస్తుందన్నారు. బిజెపి పార్టీలో గ్రూప్ తగాదాలు లేవని అందరం కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ఇది కేవలం జిల్లా స్థాయి సమావేశం మాత్రమే అని గుర్తు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు బలమైన అభ్యర్థులను నిలిపేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. బిజెపి పార్టీలో పనిచేసిన ప్రతి కార్యాకర్తకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మనోహర్, బాలి శివకుమార్, పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి జంటుపల్లి వెంకట్, ఎస్సీ మోషే నాయకులు, తాండూరు మండల బిజెపి ఇన్చార్జి అధ్యక్షుడు వడ్ల విజయకుమార్, తాండూరు పట్టణ మాజీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, తాండూరు మండల బిజెపి మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-ఎస్ఐ నుమాన్ అలీ




**బషీరాబాద్ అక్టోబర్ 05 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో ఆర్.ఎం.పి డాక్టర్ జయరాం చారి హాస్పిటల్ పక్కన ఉన్న ఇల్లు రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలి ఒక వ్యక్తి పై ఇంటి గోడా పడడంతో స్థానికంగా నివాసం ఉంటున్న ఇద్దరు అబ్దుల్ ఖదీర్, తులసి, చూసి వ్యక్తిని కాపాడడం జరిగింది.

విషయం తెలుసుకున్న బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ అలీ. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు ఈ సందర్భంలో ఎస్ఐ మాట్లాడుతూ వర్షం కురిసే సమయంలో పాత ఇండ్లలో పురాతన గదులలో నివాసం చేయరాదని వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అత్యవసరం ఉంటేనే బయటికి రావాలి, వాగులు, వాడుకలు, కరెంటు స్తంభాల దగ్గర చిన్నపిల్లలు ఎవరు వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రజల ప్రాణాలు రోడ్లలో కాదు ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కరుగుతున్నాయి

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రోడ్ల శాఖ - నిద్రపోతున్న ప్రభుత్వం!




**మోమిన్ పేట్ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట్ మండలం పరిధిలోని పల్లెపల్లె రోడ్లు ప్రమాదాలకు కేంద్రబిందువులుగా మారాయి. వర్షాలు పడినప్పుడల్లా రోడ్లు గుంతలతో నిండిపోతూ, చిన్న వాహనాల నుండి బస్సుల దాకా ప్రయాణం కష్టసాధ్యమవుతోంది. కొన్నిచోట్ల రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయి, పక్కనున్న పొలాల్లోకి వాహనాలు జారిపడుతున్న ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయిప్రజలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారురోడ్లు కాదేమో, ఇది మృతి బాటలా మారింది" అని మండిపడుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం ఫోటోలకు మాత్రమే పనులు చూపిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు ప్రతిరోజు స్కూల్కి వెళ్ళేటప్పుడు ప్రమాద భయంతో బయల్దేరుతున్నారు. రైతులు పంటను మార్కెట్కు తీసుకెళ్లే పరిస్థితి లేక మోసపోతున్నారు. అంబులెన్స్లు కూడా ఈ రోడ్లలో ఇరుక్కుపోయి ప్రాణాలు రక్షించలేకపోతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా, వాహనాలు దెబ్బతింటున్నా ః ప్రభుత్వం మాత్రం మూగవేషం వేస్తోంది. అభివృద్ధి పేరిట కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయంటూ చెప్పుకుంటున్నా, నేలపై మాత్రం ఒక్క ఇంచు కూడా మెరుగుదల కనపడడం లేదు. ప్రజల ప్రాణాల కంటే కాగితాలపై రోడ్లు వేసే పాలన ఇది ఎక్కడికి దారి తీస్తుంది? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యపై స్పందించి రోడ్లను మరమ్మతు చేయకపోతే, పెద్ద స్థాయి ప్రజా ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణాలు రోడ్లలో కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యంలో కరుగుతున్నాయి.



## ఈత కోసం అని వెళ్లి మృత్యువాత పడ్డ యువకుడు



**యాలాల్ అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** యలల మండల పరిధిలోని ముఖందాపూర్ గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది గ్రామస్తులు యలల ఎస్సై విటల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తారాబై రతన్ దంపతులకు ఒకే కుమారుడు ప్రస్తుతం ఆయన పాలిటెక్నిక్ రెండో సంవత్సరం విద్యను అభ్యసిస్తున్నాడు విద్య అభ్యసన చేస్తున్నాడు దసరా పండుగ సందర్భంగా గ్రామంలోకి రావడం జరిగింది సరదాగా ఆదివారం మధ్యాహ్నంసునీల్ 17 సంవత్సరాలు ఈతకు వెళ్లడం జరిగింది. దీంతో చెరువులో మునిగి మృత్యువాత పడ్డట్లు తెలిపారు విషయంతో ముకుందాపూర్ గ్రామంలో విషాద చాలు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామంలోని చిన్న పెద్దలు అందరూ దుఃఖసాగరంలో మునిగారు మంచి విద్య అభ్యసించి తండ్రులతోపాటు గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని అందరూ ఆశించడం జరిగింది. కానీ అనుకోని సంఘటన వలన ఆ విద్యార్థి మృతి చెందడంతో గ్రామస్తుల ఆశలతో పాటు తల్లిదండ్రులకు పెద్ద విషాదాన్ని నెలకొల్పింది ఈ దసరా పండుగ ముక్తాపూర్ గ్రామానికి కల్చరన్నట్లుగా గ్రామస్తులు పేర్కొంటున్నారు యువకుడు చనిపోవడంతో గ్రామస్తులు చిన్నలు పెద్దలు అందరూ కన్నీటిపర్వతం అయ్యారు నిరాశలైన తల్లిదండ్రులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఈ సందర్భంగ ముకుందాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడుసాయిలు మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ రాజు గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు తీవ్రంగా ఆందోళన గురయ్యారు ఇటువంటి సంఘటన జరగడం బాధాకరంగా ఉందని గ్రామస్తులు పాటు మాజీ ప్రజాప్రతిని కూడా బాధను వ్యక్తం చేశారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు

- యువత చేరికలు పార్టీకి పట్టుకొమ్మలాంటిది
- ఓబీసీ మోర్చా, యువ మోర్చా నాయకులకు నియామక పత్రాలు అందజేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** మసీదు బండ, కొండాపూర్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి, పాపిరెడ్డి నగర్ డివిజన్ నుండి డివిజన్ ట్రెజరర్ విజయ్ కుమార్, బిజేవైఎం నాయకులు వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,అధ్యక్షులు బాలు యాదవ్,సమక్షంలో పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలు చేరగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నరేంద్ర మోడీ నాయకత్వానికి ఆకర్షితులై,దేశ ,రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీయే సరైనదని గమనించి ఆదివారం యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలుపుతూ,దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మనందరం బలపరిచి రేపు రానున్న రోజుల్లో నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడి పని చేయాలని సూచిస్తూ. నూతనంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా మురళి యువమోర్చా అధ్యక్షులుగా రవి కుమార్ నియమితులైనందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రవి కుమార్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి,శ్రీకాంత్ యాదవ్,కవిత, పవన్ పార్టీలో చేరిన వారు ప్రేమ్,కార్తీక్, హరీష్శేఖర్, ప్రేమ్,శివ,భాను,వంశీ,యశ్వంత్,వినయ్,రాము చందు, విక్కీసాయి ప్రణవ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు





**మోమిన్ పేట్ అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి వెంకట్ పుట్టినరోజు వేడుకలు ఏజేఆర్ ఫంక్షన్ గార్డెన్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మో మిన్ పేట్ మండలం బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీటీసీ జడ్పిటిసిలకు పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి



**సంగారెడ్డి. అక్టోబర్ 5 ప్రజాజ్యోతి :** సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసిలకు పోటీ చేసే అభ్యర్థులు ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డుతో పాటు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సెంట్రల్ జోన్ కమిటీ మెంబర్ మిట్టపల్లి రాజేశ్వర్ తెలిపారు. తమ పార్టీ అభ్యర్థులే కాకుండా వివిధ పార్టీల నాయకులు టికెట్లు రాని వాళ్ళు ఉంటే తమ పార్టీకి దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు. దూర ప్రాంతాలు ఉన్న వాళ్లు తమ ఫోన్ నెంబర్ కు 9000738683 సంప్రదించాలని ఆయన పిలుపునిచ్చారు. ఢిల్లీలో చేసిన అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి కేజీర్వాల్ ఎన్నిక సమయంలో ప్రతి ఇంటింటికి ప్రచారం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. విద్య వైద్యం. ఢిల్లీలో ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన వాగ్దానాలను మర్చిపోయిందని ఆయన అన్నారు. ఏది ఏమైనా జడ్పిటిసి ఎంపీటీసీ స్థానాలలో తమ పార్టీ అభ్యర్థులు నిలబెడతామని ఆయన అన్నారు. ఎన్నికల పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని లేదా ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా దుర్గా దేవి నిమ్మర్జన వేడుకలు పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






**శేరిలింగంపల్లి,అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, ఆదర్శ్ నగర్, లింగంపల్లి, బాపునగర్ చందానగర్లో శరన్నవరాత్రుల సందర్భంగా 11 రోజుల పాటు పూజాలందుకున్న దుర్గాదేవి విగ్రహాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండప నిర్వాహకులు దుర్గామాత విగ్రహాన్ని అద్భుతంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. బాజా భజంత్రీల నడుమ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు సాగింది. మహిళలు,యువతులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగనంపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డీజే స్టెప్పులు వేసి యువతలో జోష్ నింపారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. దసరా నవరాత్రుల్లో విశేష పూజలు అందుకున్న దేవి మాత విగ్రహాల నిమర్జన ఘట్టంలో భాగంగా కన్నుల పండువగా అంగరంగా వైభవంగా ఊరేగింపు కొనసాగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యమత్యం పెంపొందుతుందని అన్నారు. ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి అస్సిసులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, ప్రవీణ్, నరేందర్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్,సుధాకర్ రెడ్డి,రవీందర్, కృష్ణ, ప్రసాద్, సత్యనారాయణ, ప్రణయ్, లింగంపల్లి భగత్ సింగ్ యూత్ ఆయా మండప ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ క్లినిక్స్ను ప్రారంభించిన కొమ్మిరి శెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్ క్లినిక్స్ను పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఈ కార్యక్రమంలో క్లినిక్ నిర్వాహకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సూర్య దేవాలయములో పల్లకి సేవ

జగిత్యాల టౌన్,అక్టోబర్ 05, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని స్థానిక చింతకుంట చెరువు సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సూర్య భగవానుని విశిష్టతను ఆలయ అర్చకులు వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక





దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.అష్టమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఫౌండర్,ఛైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్, మల్లారెడ్డి, ఎల్ల మెల్లి సత్యనారాయణ, మార మహేష్, యశ్వంత్, చెన్నూరి శ్రీధర్, సత్యనారయణ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

జగిత్యాల టౌన్,అక్టోబర్,5: (ప్రజాజ్యోతి )
తల్లితండ్రులను నిరాదారిస్తున్న కొడుకులకూ, కోడళ్లకూ తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఆదివారం జిల్లా



కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లాలోని జగిత్యాల, సారంగపూర్, ధర్మపురి, గొల్ల పల్లి మండలాలకు చెందిన కొడుకులు, కోడళ్ళను వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా నిరా దరిస్తే రెవిన్యూ డివిజనల్ అధికారి వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ ఆరు నెలలకు పైగా జైలుశిక్ష వేస్తారని తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హరి అశోక్ కుమార్ హెచ్చరించడంతో కొడుకు లు కోడళ్లు ఇకపై ఇటువట్టి పొరపాటు చెయ్యమని ఒప్పంద పత్రాలు వ్రాసిచ్చి తల్లి తండ్రులను వెంట తీసుకెళ్లారు.

## కండ్లపెల్లి చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన గంగపుత్రులు
- మా జీవన ఆధారం ఈ చేరువే మమ్ములను మా

**కుటుంబాలను ఆదుకోండి అని వినతి పత్రం సమర్పణ.**

జగిత్యాల టౌన్, అక్టోబర్05,ప్రజాజ్యోతి
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల పట్టణ వాణి నగర్,బీట్ బజార్,పురాణిపేట గంగపుత్ర సభ్యులు. జగిత్యాల కండ్లపల్లి పెద్ద చెరువు ఉప్పరీ పెట్ శివారు లో గల చెరువు కట్ట వర్షాల



కారణంగా వరద ప్రవాహం పెరిగి కట్ట పగుళ్లు ఏర్పడి తెగిపోయే ప్రమాదం ఉంది అని ఆ కట్టను మరమ్మతులు చేసి బాగు చేయాలని గంగపుత్రులు వినతిపత్రాన్నిఅందజేయగా,తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్వయంగా వెళ్ళి పెద్ద చెరువు కట్టను పరిశీలించి, క్వాలిటీ కంట్రోల్,కన్స్ట్రక్షన్ ఎస్ఈ లు బుచ్చిరెడ్డి, జగదీశ్వర్ లతో ఫోన్ లో మాట్లాడి కట్ట పరిశీలించాలని, సమస్యను త్వరగా పరిష్కరించాలని, త్వరిత గతిన మరమ్మత్తు పనులు చేపట్టాలని ఫోన్ లో వారితో మాట్లాడారు. ఈ సందర్భంలో చెరువు కట్ట శివారు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట మాజీ కౌన్సిలర్ లు,గంగపుత్ర సంఘ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వారి ఆధ్వర్యంలో విజయ దశమి ఉత్సవాలు

జగిత్యాల టౌన్,అక్టోబర్ 5,ప్రజా జ్యోతి
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా



ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు అందులో భాగంగా గణేష్ నగర్, భవాని నగర్, గోవింద్ పల్లి, కాలనీ లోని హిందు బంధువులు అందరు కలిసి గోవింద్ పల్లి బస్తీగా పరిగణించడం జరుగుతుందని అందులో భాగంగా 2025 అక్టోబర్05 ఆదివారం రోజున గోవిందపల్లి బస్తీలోని ఎల్జీ గార్డెన్ కళ్యాణ మండపంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోయిన్ పల్లి




శ్రీదర్ రావు,ప్రధాన వక్త గా సాయి మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానవక్త సాయి మధుకర్ మాట్లాడుతూ హిందుత్వ రక్షణ, వ్యక్తి నిర్మాణం,ఆర్ఎస్ఎస్ యొక్క ధ్యేయమని, ఐదు అంశాలను లక్ష్యంగా తీసుకొని , ప్రధాన వక్త ప్రసంగించారు. 1) కుటుంబాలు కలిసి ఉండాలని,2) పర్యావరణ పరిరక్షణ, 3) పౌరుల విధులు గుర్తు చేయడం, 4) సార్వజనీన పండుగలు నిర్వహించడం, 5) దేశ సమగ్రత కాపాడుకోవడం పురస్కరించుకొని ప్రధాన వ్యక్త చక్కగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎల్జి గార్డెన్ అధినేత కొక్కుల రమేష్, తవుటు రామచంద్రం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పౌరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో ఆలరించిన భవాని మాలదారులు

ముస్తాబాద్ అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి )
మార్కెట్ శివాలయం వద్ద భవాని మాత శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించారు దుర్గామాతను ఆలయ అర్చకులు హరీష్ పంతులు కమిటీ సభ్యులు భవాని మాలదారులు ట్రాక్టర్ పై ఆలరించిన అమ్మవారిని ఊరేగింపుతో భక్తులు ఊరేగింపులు నిర్వహించారు భవాని మాలదారులు అమ్మవారిని డీజే పాటలతో కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేస్తూ అమ్మవారి



శోభాయాత్ర కు శోభను తెచ్చారు అమ్మవారి డీజే పాటలకు నృత్యాలు దాండియా కోలాటాలు ఆడడం దారి పొడవునా చూపరులను ఆకర్షించింది అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు సాయంత్రం నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో భవాని మాలదారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రతి పేదవాడి గుండెల్లో నిలిచిన (కాక) వెంకటస్వామి

### ప్రతి ఒక్కరూ (కాక) వెంకటస్వామిని ఆదర్శంగా తీసుకోవాలి
### అంబేద్కర్ సంఘం నాయకులు న్యాతరి శ్రీనివాస్.

సుల్తానాబాద్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ దిగ్గజం, సుదీర్ఘ అనుభవం కలిగిన తెలంగాణ,పోరాట యోధుడు, ఢిల్లీలో తెలంగాణ వాదనలు వినిపించి ఏఐసీసీ పెద్దలను ఒప్పించి మెప్పించిన మేధాశక్తి కలిగిన గొప్ప నేత స్వర్గీయ ( కా కా)వెంకటస్వామని అంబేద్కర్ సంఘం నేత న్యాతరి శ్రీనివాస్ కొనియాడారు. ఆదివారం (కాకా) గడ్డం వెంకటస్వామి,96వ జయంతోత్సవ కార్యక్రమం మున్సిపల్ లోని వెంకటస్వామి విగ్రహం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించగా, హాజరైన అంబేద్కర్ సంఘం సీనియర్ నేత న్యాతరి శ్రీనివాస్ వెంకట్ స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన శైలిలో పార్టీని నడిపించి ఏడుసార్లు పార్లమెంట్ సభ్యునిగా రెండుసార్లు కేంద్రమంత్రిగా పనిచేసే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేశారని కొనియాడారు. కార్మిక మంత్రిగా వెంకటస్వామి కార్మికుల పక్షాన పోరాడి వారికి అండగా నిలిచి కార్మిక నేతగా గుర్తింపు తెచ్చుకున్నాడని, దేశవ్యాప్తంగా కార్మిక నాయకుడు అంటే కాక వెంకటస్వామి అన్న పేరు ఉందని కొనియాడారు. కాకా ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని న్యాతరి



శ్రీనివాస్ సూచించారు.

## దళిత వాడ అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ.
### పలు సమస్యలపై వినతి పత్రం అందించిన సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ వాసులు

సుల్తానాబాద్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):
సుల్తానాబాద్ మున్సిపల్ ఆరవ వార్డు సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే విజయ రమణారావు నివాసంలో సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ నాయకులు పలు సమస్యలపై ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి పత్రం అందించారు. గత కొన్ని సంవత్సరాలుగా సుభాష్ నగర్ ఎస్సీ కాలనీ లో నివాసం ఉ ంటున్న ప్రజలకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడంతో దానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు వెచ్చించి సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీ ల నిర్మాణం చేయాలని, ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువ శాతం ఎస్సీలకు కేటాయించాలని, అంబేద్కర్ విగ్రహ స్థానంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు



చేసి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు, అంబేద్కర్ సంఘం సీనియర్ నేత న్యాతరి ప్రభాకర్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, మాజీ వార్డు సభ్యులు ఆరేపల్లి ఇలా రావు, న్యాతరి శ్రీనివాస్, మహంకాళి శంకరయ్య, న్యాతరి జయరాజు, చిలుముల లక్ష్మణ్, న్యాతరి కాళీ చరణ్, ఆరేపల్లి కొమురయ్య, న్యాతరి స్వామి, కల్వల రాజు, కల్లేపల్లి దేవేందర్, న్యాథరి రమేష్, మామిడిపల్లి నంబయ్య, తదితరులు వినతి పత్రం అందజేశారు.

## నామినేటెడ్ పదవి ఇప్పించాలని ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతి పత్రం అందజేసిన. న్యాతరి శ్యామ్ సుందర్

సుల్తానాబాద్, అక్టోబర్ 05(ప్రజా జ్యోతి):
గత 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కి సేవ చేస్తున్న తనకు ప్రభుత్వం ఇస్తున్న నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించి, నామినేటెడ్ పదవి ఇప్పించాలని కాంగ్రెస్ పార్టీఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ ఆదివారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థి దశ ఎన్ ఎస్ యు ఐ లో అంచలంచలుగా పనిచేస్తూ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా పనిచేస్తున్న తనకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని న్యాతరి శ్యాంసుందర్ ఎమ్మెల్యే విజయ రమణారావును వేడుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధితో



పనిచేశానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఆందోళన కార్యక్రమాలలో భాగస్వామ్యమై పనిచేశానని, శ్యాంసుందర్ ఎమ్మెల్యేకు తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసినట్లు వినతిపత్రంలోపేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా, సుశిక్షితుడైన కార్యకర్తగా, నాయకునిగా పనిచేస్తున్న తనను గుర్తించి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రాష్ట్రస్థాయి నామినేటెడ్ డైరెక్టర్ పదవిని ఇప్పించాలని ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,న్యాతరి శ్యామ్ సుందర్ కోరారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 5( ప్రజా జ్యోతి)
ప్రతీ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.
ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.



## జిల్లా గౌడ సంక్షేమ సంఘ మీడియా ఇంచార్జ్ గా సుద్దాల శ్రీనివాస్ గౌడ్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 5 ( ప్రజా జ్యోతి )
రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన సుద్దాల శ్రీనివాస్ గౌడ్ ని రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా మీడియా ఇంచార్జీ గా రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ కార్యాలయం లో ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిదుగు గోవర్ధన్ గౌడ్



మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గౌడ సామాజిక వర్గానికి ఐక్యత కోసం, గౌడ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నందుకు గుర్తించి ఇట్టి నియామాకాన్ని చేపట్టడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ చీదుగు గోవర్ధన్ గౌడ్ అన్నారు. రానున్న కాలంలో గౌడ్ ల సంక్షేమం కోసం మరియు భవన నిర్మాణం, సంఘ బలోపేతంకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధానకార్యదర్శి బుర్ర నారాయణ గౌడ్ జిల్లా కోశాధికారి మషణం తిరుపతి గౌడ్ గంట కార్తీక్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్ వంగ మల్లేశం గౌడ్ తీగల రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాక

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు

సుల్తానాబాద్ అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి)
తెలంగాణ ముద్దు బిడ్డ మాజీ కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాకా) 96 వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని కాకా గారి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పేదల



అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు కాకా ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కాక జయంతినీ అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.
కార్మిక ఉద్యమాలలో ఆయన ప్రత్యక్షంగా పోరాటం చేశాడని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపిన వ్యక్తి కాక అని కొనియాడారు.
హైదరాబాదులోని వందలాది బస్తీలతో గడ్డం వెంకటస్వామి జీవితం పెనవేసుకుందని పేద ప్రజల ఇండ్ల కోసం స్థల సౌకర్యం కల్పించిన మహనీయుడని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు, దేశంలోనే అత్యున్నత స్థానంలో సేవలు అందించిన వెంకటస్వామిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు మున్సిపల్ కమిషనర్ రమేష్ శ్రీగిరి శ్రీనివాస్ వేగోలం అబ్బయ్య గౌడ్ పన్నాల రాములు సజ్జత్ అమీర్ శెట్టి తిరుపతి ముస్త్యాల రవి కోడి కనకయ్య కల్లేపెల్లి జానీ అరెపెల్లి రాహుల్ పల్లె సురేష్. టీ కే ప్రభాకర్ మెంగనీ శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బెటాలియన్ లో ఘనంగా గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు

సత్తుపల్లి అక్టోబర్05(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ బెటాలియన్ లో గడ్డం వెంకట స్వామి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు అదనపు కమాండెంట్ అంజయ్య పాల్గొని శ్రీ కాకా చిత్రపటానికి



పూలమాలలు వేసి,నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిధి అయిన పటాలపు అదనపు కమాండెంట్ మాట్లాడుతూ గడ్డం వెంకట స్వామి ఆ రోజుల్లో దళితులంటేనే వివక్షతకు గురవుతున్న రోజులు,కూడు,గుడ్డ, గూడు ఉంటేనే చాలు అని అనుకునే దళిత సమాజం నుంచి భారత రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడని పేర్కొన్నారు. బడుగుల అస్తిత్వం కోసం, తన జీవితాంతం శ్రమించి, శ్రామికులకు, పేదలకు గూడు కల్పించేందుకు గుడిశలు వేయించి, తన ఇంటి పేరునే గుడిశాల వెంకట స్వామి అని అనుకునేలా సేవించిన,గొప్ప నాయకుడు కాబట్టి అటువంటి,కాకా ఆశయ సదనకై మనమందరము కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆర్ ఐలు, ఆర్ ఎస్ ఐలు పటాలపు, ఇతర అధికారులు, సిబ్బంది మినిస్టీరియల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గాదేవి శోభాయాత్ర: మహిళల కోలాటాలు, నృత్యాలతో భక్తి శ్రద్ధలుతో..

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

మండలం పరిధిలోని వి ఆర్ బంజారా,పాపటపల్లి రైల్వే, గ్రామంలో దుర్గాదేవి ఉత్సవాల ఘనంగా ముగింపు సందర్భంగా దుర్గాదేవి



నవరాత్రులు గ్రామంలో శోభాయాత్ర ఘనంగా జరిగింది. నిమజ్జనం కోసం భారీ ఊరేగింపు నిర్వహించారు. మహిళలు కోలాటాలు, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా యాత్రలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వీధులలో వివిధ కలర్ఫుల్ డ్రెస్ కోడ్ కనువిందుగా కనిపించాయి. గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

## వెంకటమ్మకు నివాళులర్పించిన ప్రముఖ న్యాయవాది బయ్యవరపు శ్రీనివాసరావు..

తల్లాడ, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పాస్టర్ గొడ్ల సుధాకర్ మాతృమూర్తి వెంకటమ్మ ఇటీవల మరణించారు. ఆమె



దశదినకర్మ ఆదివారం గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి తల్లాడ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బయ్యవరపు శ్రీనివాసరావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. సుధాకర్ తనకు చిరకాల మిత్రుడని, ఆయన మాతృమూర్తి అకాల మృతి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్ న్యూస్ సీఈవో విసనపల్లి శ్రీనివాస్, కొత్తగూడెం బ్యాంకు మేనేజర్ గొడ్ల మల్లేష్, శివ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేత తుమ్మలపల్లి రమేష్ ..

తల్లాడ, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):

లితల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర కోటేశ్వరరావు, శ్రీలత దంపతుల కుమారుడు రవికుమార్ వివాహం శనివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా నూతన దంపతులను



కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులి వెంకట నరసయ్య, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

## మల్లవరంలో ఊటవాగుకి రోడ్డు, బ్రిడ్జి నిర్మించాలని రైతులు వినూత్న నిరసన..

- **పొలాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్న అన్నదాతలు..**
- **కలెక్టర్, మంత్రులకు వినతులు అందజేత..**
- **శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు ఆందోళన..**

తల్లాడ, అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో పొలాలకు వెళ్లే ఊటవాగుకు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టాలని ఆదివారం ఆ గ్రామ రైతులు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామ సమీపంలో ఉన్న ఆ ఊటవాగులోకి దిగి ఎలా వెళ్లాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఓట్లు కోసం నిత్యం తిరిగే నేతలు రైతుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్రంగా వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో ప్రధాన సమస్య అయిన ఈ సమస్యను పరిష్కరించేంతవరకు ఓట్లు కూడా వేసేందుకు ముందుకు రామని భీష్మించుకుని కూర్చునే పరిస్థితి నెలకొంది. వివరాలు ప్రకారం.. మల్లవరం గ్రామం నుండి లోల్లూరుగూడెం తో పాటు పరిసర పొలాలకు వెళ్లాలంటే రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ వాగు కింద



వందలాది ఎకరాలు సాగు విస్తీర్ణం జరుగుతాయి. అయితే వాగు ఉండటం వల్ల రైతులు అటువైపు వెళ్లేందుకు వాగులో నీరు ఉండటం వల్ల వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అదే కాకుండా మహిళ రైతులు అయితే చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆ గ్రామానికి చెందిన అనేక మంది రైతులు ఇటీవల జిల్లా కలెక్టర్ అనుదీప్ తో పాటు మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో మల్లవరం గ్రామ రైతులు ఆ వాగులోకి దిగి నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తామని అంటున్నారు. రైతులకు న్యాయం చేస్తామని చెబుతున్న నేతలు ఈ సమస్యను పరిష్కరించడంలో వెనకడుగు వేస్తున్నారని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు కల్పించుకొని ఈ ప్రధాన సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోదావరిలో కొనసాగుతున్న అమ్మవారి విగ్రహాల నిమజ్జనాలు

### పరిశీలించిన సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట

భద్రాచలం, అక్టోబరు 5,ప్రజాజ్యోతి :
భద్రాచలంలోని గోదావరి నదిలో నిమజ్జన ఘాట్ వద్ద గత మూడు రోజులుగా నవరాత్రులు పూర్తి చేసుకొని వస్తున్న దుర్గాదేవి అమ్మవారి విగ్రహాల నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 570 విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఆది, సోమవారాల్లో సైతం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఆదివారం నిమజ్జన ఘాట్ను భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విధి నిర్వహణలో ఉన్న ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ, గ్రామ పంచాయతీ, నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి నిమజ్జన ఏర్పాట్లను ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలన్నా. విగ్రహాలను క్రేన్ సహాయంతో తీసేటప్పుడు భక్తులు లేకుండా చూడటానికి వచ్చే ప్రజలు కాని ఎవరూ దగ్గరకు రాకుండా



జాగ్రత్తగా వాహనాల నుంచి తీసి మెల్లిగా గోదావరిలో నిమజ్జనం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దారు దనియాల వెంకటేశ్వర్లు, ఎంపిఐ వెంకట పుల్లయ్య, ఇరిగేషన్ డీఈ మధు, వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సీఐ నాగరాజు పాల్గొన్నారు.

## అన్ని సెగ్మెంట్లలో విజయమే లక్ష్యంగా పని చేయాలి

### బీఆర్ఎస్ మండల కన్వీనరు ఆకోజు సునీల్

భద్రాచలం, అక్టోబరు 5,ప్రజాజ్యోతి :

భద్రాచలంలోని అన్ని ఎంపీటీసీ సెగ్మెంట్లలో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనరు ఆకోజు సునీల్ అన్నారు. భద్రాచలంలో ఆదివారం వివిధ ఎంపీటీసీ సెగ్మెట్ల బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాచలం జడ్పీ స్థానంను గులాబీ జెండా కైవసం చేసుకోవాలని అన్నారు. అన్ని ఎంపీటీసీ సెగ్మంట్లలో ప్రచారంను



విస్తృతస్థాయిలో చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. త్వరలోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనరు రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## బీసీఎం10: నూతన కార్యవర్గ కమిటీని సన్మానిస్తున్న దృశ్యం

### లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ నూతన కార్యవర్గం

భద్రాచలం, అక్టోబరు 5, ప్రజా జ్యోతి:
లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీరామ



నూతన క్లబ్ కార్యవర్గ సభ్యులను ఆదివారం హరిత హోటల్ లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షులుగా చల్లగుండ్ల నాగేశ్వరరావు, కార్యదర్శిగా భూక్య రంజిత్ నాయక్, కోశాధికారిగా జి. భరత్లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఎంపికైన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఈ నెల 11న క్లబ్ గవర్నర్ సమక్షంలో ఏర్పాటు చేయనున్నట్లు క్లబ్ రీజినల్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిద్దారెడ్డి, మాజీ అధ్యక్షులు చావా లక్ష్మీనారాయణ, హరిచంద్రనాయక్, సోమశేఖర్, బాల నర్సారెడ్డి, గాదె మాధవరెడ్డి, బి.వెంకటరెడ్డితో పాటు క్లబ్ సభ్యులు బిల్లిపెల్లి రంగారెడ్డి, కంబంపాటి సురేష్కుమార్ పాల్గొన్నారు.

## బీసీఎం011 ప్రసంగిస్తున్న దృశ్యం

భద్రాచలం, అక్టోబరు 5, ప్రజా జ్యోతి:
రాజ్యాంగంలోని ఐదో షెడ్యుల్లో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, కొమరం బీమ్ జిల్లాల జడ్పీ చైర్మన్ స్థానాలను గిరిజనులకే కేటాయించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. భద్రాచలంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ షెడ్యుల్ ప్రాంతంలో గిరిజనేతరులకు అవకాశం ఇచ్చే రొటేషన్ పద్ధతిని ఆపాలని అన్నారు. మిగిలిన జిల్లాల కంటే అధిక గిరిజన జనాభ కలిగిన జిల్లాల్లో జిల్లాపరిషత్ స్థానాలకు ఎస్టీ రిజర్వేషన్ ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన జిల్లాపరిషత్ రిజర్వేషన్లలో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. ఆదివాసీలు అధికంగా ఉన్న కొత్తగూడెం, ఆదిలాబాద్, కొమరం భీమ్, మహబూబాద్ జిల్లాల్లో జనరల్ స్థానాలుగా ప్రకటించడం పూర్తిస్థాయిలో ఏజెన్సీ, ఆదివాసీలు ఉన్న మండలాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను జనరల్, ఇతర వారికి రిజర్వు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజనుల హక్కులకు విరుద్ధమన్నారు. తక్షణమే ఈ రిజర్వేషన్లను పునః సమీక్షించాలని కోరారు. ఈ సమావేశంలో మడివి రమేష్, సోయం జోగారావు, పాయం నరసింహారావు, కుంజా శ్రీను, సతీష్, సోడెం ప్రసాద్, హనుమంతరావు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట..

### మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :
సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతుందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతుందని మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం



మున్సిపాలిటీ,వెంకటగిరి గ్రామంలో చింతలచెరువు బిక్షం అనే లబ్ధిదారుడికి మూడు లక్షల రూపాయల విలువగల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా చెక్కును అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మంత్రి పొంగిలేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేకమంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు ఆనాతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి,పొంగులేటి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాడన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడడం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిన్నబోయిన వెంకటనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, చప్పిడి గోవిందరావు, బైరు రవికుమార్, సంఘాని వెంకటేష్, మొర్రి మేకల జవహర్లాల్, ఓగెబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల విద్యార్థిని సింధుకు ఎంబీబీఎస్ సీటు

భద్రాచలం టౌన్, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి:
నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్షా ఫలితాల్లో భద్రాచలం సెయింట్ పాల్స్ స్కూల్ విద్యార్థిని వి. సింధు సిద్ధిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి కుటుంబ సభ్యులతో పాటు పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. సింధు తండ్రి వి. బాబురావు, తల్లి వెంకటలక్ష్మి తమ కుమార్తె సాధించిన ఈ విజయంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ డా. కె.



అబ్రహం, ప్రధాన ఉపాధ్యాయురాలు డా. కే. రాధామంజరి సింధు క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో తన లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆమె ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ డా. కె. అలీనా శాంతి సింధు విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అదే పాఠశాలలో బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న బాబురావు సింధు తండ్రి కావటం విశేషం

## భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం, అక్టోబరు 5,ప్రజాజ్యోతి :
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ఆదివారంను పురస్కరించుకొని ఆర్జిత సేవలో భాగంగా స్వామి వారికి అభిషేకం, స్వర్ణ పుష్పార్చన భక్తుల సమక్షంలో నిర్వహించారు. సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ వేదికలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, ఈ జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. కాగా దేవస్థానం నిత్యన్నదాన



పథకంకు హైదరాబాద్కు చెందిన టికె శ్వేత దంపతులు రూ.1,01,116లు, గోశాల నిర్వహణకు రూ.75,510 విరాళంగా అందజేశారు.


## భక్తిశ్రద్ధలతో భక్తులు. పూజలు ఘనంగా కుంకుమ పూజ.

గుండాల ప్రజా జ్యోతి 5.
మహా లక్ష్మమ్మ వారి గుడి ముందు మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమపూజ నిర్వహించారు సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట ఉన్నందున ఆదివారం మహాలక్ష్మి అమ్మవారి గుడి ముందు గణపతి హెూమం నిర్వహించిన అనంతరం మహిళలచే పూజారులు కుంకుమ పూజ నిర్వహించారు మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ లో పాల్గొన్నారు అమ్మవారి విగ్రహానికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు అనంతరం ధాన్యాభివాసం పుష్పాభివాసం నిర్వహించి నారు మహాలక్ష్మమ్మ వారి గుడి నిర్మాణదాత పోలు రమేష్ రేణుక దంపతులచే పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తిరుకొండూరు వెంకటేశ్వర్లు కోడూరి శ్యామ్ మానాల వెంకన్న యాసారపు సురేష్ గుండెబోయిన లక్ష్మణ్ పిల్లి కృష్ణ మాచర్ల వంశీ గడ్డం సాయి ఆర్ఎంపి రాంబాబు బత్తిని సాయన్న బత్తిని రమేష్ తదితరులు పాల్గొన్నారు



# యువకుడు అదృశ్యం

మిర్యాలగూడ అక్టోబర్ 05,( ప్రజాజ్యోతి ):



పట్టణంలోని షాబునగర్ కి చెందిన షేక్ ముజీబ్ (23) అనే యువకుడు కనిపించకుండా పోయినట్లు అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి ఆదివారం తెలిపారు. ఈనెల 1వ తారీఖున ఇంట్లో స్వల్ప వాగ్వాదం జరగటంతో బయటికి వెళ్లిపోయాడని అప్పటినుంచి ఇంటికి తిరిగి రాకపోవడంతో, బంధువుల ఇల్లు, చుట్టుపక్కల గ్రామాల్లో వెతికిన ఆచూకీ లభించక పోవడంతో అతని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిందని,ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అభ్యర్థి ఎవరు?

మొదటిపేజీ తరువాయి..

త్రిమెన్ కమిటీ నుంచి ఇప్పటికే లిస్ట్ ఖరారైనట్లు తెలుస్తుంది. లిస్ట్‌లో ముగ్గురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్, %జచీ% రెడ్డి పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తున్నటు తెలుస్తుంది. బీఆర్ఎస్ సానుభూతిని బ్రేక్ చేస్తూ పార్టీని గెలుపు తీరాలవైపు తీసుకెళ్లే వారికోసం తీవ్రంగా కసరత్తు చేస్తుంది కాంగ్రెస్. సో ఎలిమినేషన్ తర్వాత ఎవరు ఫైనల్ అవుతారన్నది హస్తం పార్టీలో గుబులు రేపుతుంది.బీఆర్ఎస్ సానుభూతితో వచ్చినా, బీజేపీ మరో వ్యూహంతో వచ్చినా.. కంటోన్మెంట్ ఫలితాలే జూబ్లీహిల్స్‌లోనూ రిపీట్ అవుతాయంటున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్.మరోవైపు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు, కోఆర్డినేటర్లతో మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఎవరికి టికెట్ ఇస్తే పార్టీకి మేలు జరుగుతుందన్న అంశంపై ఆరా తీశారు. సోమవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం.. ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బీజేపీ సైతం.. బై పోల్ పోరుకు సై అంటుంది. బీజేపీకి బ్రాండ్‌గా భావించే అర్బన్ ఏరియా కావడం, యువత ఎక్కువగా ఉండటంతో.. ఉప ఎన్నికలో గెలుస్తామన్న ధీమాతో ఉన్నారు. బీజేపీలోనూ అభ్యర్థి ఎంపిక కోసం త్రిమెన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఇవాళ బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. బీజేపీ నుంచి రేసులో దీపక్ రెడ్డి, కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ పేర్లున్నాయి. వీరిలో ఎవరిని ఫైనల్ చేస్తారన్నది తేలాల్సి ఉంది.గత ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ మాత్రమే గెలిచింది. సో.. సిటీ బీఆర్ఎస్ దే అన్న ధీమాతో గులాబీ పార్టీ ఉంది. సునీతపై ఉన్న సానుభూతిని గెలిచే దమ్మున్న నేత కోసమే.. కాంగ్రెస్, బీజేపీ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తుంది.

# పల్లె నుంచి పట్నం బాట..

మొదటిపేజీ తరువాయి..

ఇవాళ, రేపు ఆర్టీసీ ప్రత్యేక బస్సు సేవలు అందిస్తుంది. బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి హైదరాబాద్ చేరే క్రమంలో వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. అందుకు తగిన ఏర్పాట్లను సైతం అధికారులు ఇప్పటికే చేశారు. ప్రత్యేకంగా కరీంనగర్, ఆదిలాబాద్, హనుమకొండ, నల్గొండ, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ వంటి జిల్లాల నుంచి హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున ప్రయాణికులు వస్తున్నారు. జుబ్లీ బస్టేండ్‌తో పాటు ఎంజీబీఎస్ వద్ద ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది. మరో వైపు రద్దీకి తగ్గట్లు ఆర్టీసీ తన నిర్ణయాలను తీసుకుంటోంది. ఇప్పుడు సెలవులు పూర్తైన తర్వాత తిరుగు ప్రయాణానికి ప్రయాణికులు సొంతూళ్ల నుంచి ఇప్పటికే బయలుదేరుతున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బస్సు సేవలను నిర్వహిస్తోంది.



## గద్దెల పునరుద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం

మొదటిపేజీ తరువాయి..

నూతన మాస్టర్ ప్లాన్ రూపొందించి గద్దెల నిర్మాణానికి సిద్ధమైంది. పనుల్లో భాగంగా అమ్మవార్ల గద్దెల చుట్టూ ఉన్న నిర్మాణాల కూల్చివేత పనులను అధికారులు ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వం గద్దెల పునర్నిర్మాణం కోసం 236 కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందించింది. సెప్టెంబర్ 23 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారంలో అధికారులు, మేడారం పూజారులు, ఆదివాసీ గిరిజన సంఘాలతో సమావేశమయ్యారు. అన్ని వర్గాల అభిప్రాయాలకు అనుగుణంగా గద్దెల పునరుద్ధరణకు అడ్డంకులు తొలగడంతో నేడు పనులకు శ్రీకారం చుట్టారు. పనుల కోసం ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం 150 కోట్ల రూపాయలను విడుదల చేయడంతో పనులు స్పీడ్ గా కొనసాగనున్నాయి.2026 జనవరి 28 వ తేదీన నుండి ప్రారంభం కానున్న మహజాతర నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రభుత్వం సిద్ధం చేసింది. 100 రోజుల్లో పనుల పూర్తి చేయనే లక్ష్యంతో అధికారులు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తి కావాలని ప్రభుత్వం భావిస్తోంది. గద్దెల ప్రాంగణం చుట్టూ 8 అర్చీలు, భక్తులు అమ్మవార్లకు దర్శించుకునే



సమయంలోని ఇబ్బందులు పడకుండా ఆధునిక క్యూలైన్లు, శాశ్వత నిర్మాణాలు, మౌళిక వసతులు పూర్తి చేయనున్నారు.మొదటి దశలో గద్దెల పునరుద్ధరణ, గద్దెల చుట్టూ ప్రహరీ, గద్దెల చుట్టూ నిర్మాణ పనులు పూర్తి చేస్తారు. రెండవ దశలో గద్దెల చుట్టూ కళాకృతులు, శాశ్వత నిర్మాణాలు, క్యూలైన్లు, జంపన్న వాగు చుట్టూ అభివృద్ధి పనులు చేపడతారు. మూడవ దశలో భక్తులకు మౌళిక వసతులు, రహదారుల పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలతో అధికారులు ముందుకు వెళ్తున్నారు. ఆదివాసీ గిరిజన సంప్రదాయాలకు ఎలాంటి భంగం కలగకుండా పునరుద్ధరణ పనులు చేస్తుంది ప్రభుత్వం. వనదేవత పూజారులు, ఆదివాసీ గిరిజన సంఘాల సూచనలు, అభిప్రాయాల మేరకు పనులు మొదలయ్యాయి. గద్దెలు నిర్మాణం, వనదేవత మూలాల్లో ఎలాంటి మార్పులు లేకుండా ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో రాయితో రూపుదిద్దనున్నారు. వరుస క్రమంలో గద్దెలను తీర్చిదిద్దనున్నారు. ఇప్పుడున్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వరుస క్రమంలో పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఉండనున్నాయి. 40 సంవత్సరాల తరువాత మేడారం గద్దెలు, గద్దెల ప్రాంగణం ఆధునీకరణ జరుగుతుండడంతో ఆదివాసీ గిరిజన సంప్రదాయానికి భంగం కలగకుండా, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం వదేవతల గద్దెల పునర్నిర్మాణంను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యే లు, అధికారులు సమన్వయంతో ముందుకు పోతున్నారు. స్థానిక మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డ కావడం, అదేవిధంగా దేవాదాయ శాఖ మంత్రి సురేఖ సైతం ఉమ్మడి జిల్లా మంత్రి కావడంతో ఇద్దరు మహిళా మంత్రులు ఇతర ప్రజా ప్రజాప్రతినిధులను కలుపుకొని ప్రతి పనికి టెండర్లు పిలవడం, సమయానికి పూర్తిచేసే విధంగా ముందుకు వెళ్తున్నారు. మంత్రులు, అధికారుల్లో సమన్వయం లోపిస్తే కనుక 2026 జాతర నాటికి పనులు పూర్తి కావడం కష్టంగా మారి, భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుంది.

## సుప్రీం ముందు రిజర్వేషన్ల

# పంచాయతీ

మొదటిపేజీ తరువాయి..

రిజర్వేషన్లను సవాల్ చేస్తూ హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టులోనూ కేసులు వేశారు. దీనిపై రేపు వాదనలు వింటామని సుప్రీంకోర్టు చెప్పింది. ఈ క్రమంలో దీనిపై అఫిడవిట్ దాఖలు చేసి బలమైన వాదనలు వినిపించాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. సుప్రీంకోర్టులో తమ వాదనలను బలంగా వినిపించాలనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ఢిల్లీ బాట పట్టారు. సుప్రీంకోర్టులో వాదనలకు సంబంధించి సీనియర్ న్యాయవాదులతో చర్చలు జరపాలని నిర్ణయించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించడానికి కారణాలేంటి అనేది న్యాయవాదులకు వివరించి, వారి ద్వారా సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించాలని కాంగ్రెస్ నేతలు ఆలోచన చేస్తున్నారు. గతంలో బిహార్‌లో రిజర్వేషన్ల పెంపుదలను సుప్రీంకోర్టు కొట్టివేసిన దాఖలాలు ఉన్నాయి. గతంలో సుప్రీంకోర్టే 50 శాతం క్యాప్ విధించింది కాబట్టి.. క్యాప్‌ను అధిగమించి తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం అనగా అక్టోబర్ 6న వాదనలు వింటామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న

# వానలు..

మొదటిపేజీ తరువాయి..

మేఘాల ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ఈ మేరకు వర్షం దంచి కొడుతుంది.రోడ్లమీదకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సూచిస్తుంది. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మూసాపేట్, బేగంపేట్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తుంది. వర్షాల కారణంగా పలుచోట్ల ట్రాఫిక్ మళ్ళిస్తున్న పోలీసులు. శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారి చెరువుని తలపిస్తోంది. పలు అపార్ట్మెంట్లోకి వరద నీరు చేరుకుంది. కాగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మరో 2 గంటల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. పటాన్‌చెరు, ఆర్సీపురం, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి, మియాపూర్, కూకట్‌పల్లి, నిజాంపేట, జీడిమెట్ల, సుచిత్ర, అల్వాల్, మల్కాజిగిరి, కాప్రా, బొల్లారంలో వాన కురవనున్నట్లు తెలిపింది. తెలంగాణలోని అనేక జిల్లాల్లో ఈరోజు మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ రోజు మధ్యాహ్నం, సాయంత్రం నాటికి వర్షం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున జనాలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు కోరారు. ఈ క్రమంలో హైదరాబాద్ సహా తెలంగాణలోని అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది. కాగా తెలంగాణ రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు కుండపోత వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు, కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు.దక్షిణ కర్ణాటక నుంచి తమిళనాడు అంతర్భాగంగా సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుండగా, తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం వర్షాలు కురిశాయి. వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ





చేయడంతో హైదరాబాద్ అధికారులు, జలమండలి అధికారులు అలర్ట్ అయ్యారు. ఉస్మాన్‌సాగర్ 4 గేట్లు, హిమాయత్‌సాగర్ 1 గేట్ ద్వారా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. ఇటీవల హైదరాబాద్ మూసీ పరివాహక ప్రాంతాల్లో భారీగా వరదలు రావడంతో .. ముందస్తు జాగ్రత్తగా జంట జలాశయాలకు చేరుతున్న నీటిని జలమండలి బయటకు వదిలారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జంట జలాశయాలను అధికారులతో కలిసి సందర్శించారు. జంట జలాశయాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయడంతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. రెవెన్యూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉస్మాన్‌సాగర్ (గండిపేట) రిజర్వాయర్‌కు ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుండటంతో గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. 4 గేట్లను 2 ఫీట్ల మేర ఎత్తి 920 క్యూసెక్కులు నీటిని మూసిలోకి వదులుతున్నారు. ప్రస్తుతం ఉస్మాన్‌సాగర్‌కు 100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. హిమాయత్‌సాగర్ జలాశయానికి భారీగా వరదనీరు చేరుతోంది. ఇప్పటికే రిజర్వాయర్ పూర్తిస్థాయి సామర్థ్యానికి చేరువలో నీరు ఉండటంతో 1 గేట్ ను 3 ఫీట్ల మేర ఎత్తి 1017 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం హిమాయత్‌సాగర్‌కు 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఆరెంజ్ అలర్ట్ %-% వాతావరణ సూచనలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్త చర్యగా, హిమాయత్ సాగర్ నుండి నీటి విడుదలను దశలవారీగా 2000 క్యూసెక్కులకు, ఉస్మాన్ సాగర్ నుండి 3000 క్యూసెక్కులకు పెంచబడుతుందని అధికారులు ప్రకటనలో తెలిపారు. రెండు రిజర్వాయర్ల నుండి కలిపి మొత్తం విడుదల మధ్యాహ్నం 3:00 గంటల నుండి 5000 క్యూసెక్కులను దిగువనకు వదిలినట్లు అధికారులు తెలిపారు.

## కరూర్ తొక్కిసలాట ప్లాన్డ్ ఇన్సిడెంట్..!

మొదటిపేజీ తరువాయి..

ఘటనలో 41 మంది చనిపోయిన విషయం తెలిసిందే. దీనిపై బీజేపీ నేత తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ తొక్కిసలాట ప్లాన్డ్ ఇన్సిడెంట్ గా ఉంది. ఎందుకంటే టీవీకే అధినేత విజయ్ కోసం ఎంతమంది జనం వస్తారో ప్రభుత్వానికి తెలిసినా.. ర్యాలీకి సరైన స్థలం కేటాయించలేదు. దీనిపై సీఎం మౌనం వీడి ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటీవల కరూర్ లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందారు. ఇందులో అనేకమంది తీవ్ర గాయాల పాలయ్యారు. అయితే ఘటనకు సంబంధించి పోలీసులు పలువురుని అరెస్టు



కూడా చేశారు. మరోవైపు మద్రాస్ హైకోర్టు మాత్రం సీట్ దర్యాప్తు చేపట్టింది. అయితే, హైకోర్టు కూడా టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ పేరుని ఎందుకు ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదని, రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రధానంగా ఘటన జరిగిన తర్వాత పార్టీ నేతలందరూ అక్కడి నుంచి వెళ్లిపోవడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. అయితే, హైకోర్టు కూడా టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ పేరుని ఎందుకు ఎఫ్ఐఆర్‌లో చేర్చలేదని, రిట్ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఆదేశాలు కూడా జారీ చేసింది. ప్రధానంగా ఘటన జరిగిన తర్వాత పార్టీ నేతలందరూ అక్కడి నుంచి వెళ్లిపోవడాన్ని హైకోర్టు తప్పు పట్టింది.

## బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్యపోరాటాలే మార్గం

### శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి

బీసీ రిజర్వేషన్ల సాధనకు ఐక్యపోరాటాలే మార్గమని శాసనమండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి స్పష్టంచేశారు. క్యంగా పోరాడితేనే బీసీ రిజర్వేషన్లు దక్కుతాయని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ హెటల్‌లో జరిగిన బీసీ ప్రజాప్రతినిధులు, కులసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఏ విధంగానైనా గెలవాలనే కుయుక్తులతో కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి అధికారం చేపట్టాక ప్రజలను వంచిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పొందుపర్చితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యమని, అది తెలిసి కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు డ్రామాలకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే తమ నాయకుడు కేసీఆర్.. బీసీ, మహిళా రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి గుర్తుచేస్తూ తీర్మానం చేసి పంపారని చెప్పారు.స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకోవాలంటే సమావేశాలు, ధర్నాలతో సాధ్యపడదని, ఢిల్లీకి తరలివెళ్లి ఐక్య పోరాటాలు చేపట్టాల్సిందేనని స్పష్టంచేశారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967